www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
గురువారం ▪ 24-8-2017



20

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

- అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలి
- పీస్ కమిటీ సమావేశంలో సీపీ విక్రంజిత్ దుగ్గల్, కలెక్టర్ ఆర్వీ కర్ణన్

◆ మంచిర్యాల క్రైం

7

నల్లనేలలో.. ఎన్నికల హడావుడి

- 2019 ఎన్నికలే లక్ష్యంగా రాజ కీయ పార్టీల అడుగులు
- వారసత్వ ఉద్యోగాలే ఎజెండాగా ప్రచార వ్యూహం
- విజయంపై ఎవరి ధీమా వారిదే

సింగరేణిలో ఎన్నికల హడావుడి మొదలైంది. గుర్తింపుసంఘం ఎన్నికల ప్రకటన రావడంతో రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. బొగ్గు గనులు ఆరు జిల్లాల్లో విస్తరించి ఉండడంతో ఈ ఎన్నికలను ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. వీటిలో గెలిచి తమ సత్తాచాటి 2019 ఎన్నికలకు మార్గం సుగమం చేసుకోవాలని భావిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో వారసత్వ ఉద్యోగాలే ప్రధాన ఎజెండా కానున్నాయి. టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ వారసత్వ ఉద్యోగాలు తమ వల్లే సాధ్యమవుతాయని పేర్కొంటోంది. జాతీయ సంఘాలైన ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ కలిసి పోటీ చేసేందుకు చర్చలు జరుపుతున్నాయి. బీజేపీ మద్దతుతో బీఎంఎస్ రంగంలో దిగుతోంది. హెచ్ఎంఎస్ ఒంటరిగా బరిలో నిలవాలని నిర్ణయించుకుంది. టీడీపీ అనుబంధ టీఎన్‌టీయూసీ కూడా సత్తా చాటేందుకు ప్రయత్నిస్తోంది. మొత్తం మీద గెలుపు కోసం అన్ని పార్టీలు సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధమయ్యాయి.

9

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల



సింగరేణిలో జాతీయ సంఘాల ఆందోళన

- వేజ్‌బోర్డు ఒప్పందం కోసం సీఐటీయూ నిరసన
- లాభాల్లో 30 శాతం వాటా ఇవ్వాలని ఏఐటీయూసీ డిమాండ్

8



శ్రీరాంపూర్‌లో గని మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

ఆయు(ష్)వు లేని కేంద్రాలు

- అరకొర సిబ్బందితో అందని సేవలు
- నామమాత్రంగా మందుల సరఫరా
- పర్యవేక్షణ కరువు
- పీహెచ్‌సీల్లోనే కార్యకలాపాలు

◆ మంచిర్యాల టౌన్

మధ్య పేజీల్లో..



ఇంటర్వ్యూ
I.N.T.E.R.V.I.E.W

జిల్లాలో క్రీడల అభివృద్ధికి
పాటుపడుతున్నాం

● జిల్లా యువజనుల క్రీడల అభివృద్ధి అధికారి శ్రీకాంతరెడ్డి



మందమర్రి : నూతనంగా ఏర్పడిన మంచిర్యాల జిల్లాలో క్రీడల అభివృద్ధికి పాటుపడుతున్నామని జిల్లా యువజనుల క్రీడల అభివృద్ధి అధికారి శ్రీకాంతరెడ్డి తెలిపారు. క్రీడాకారుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. 'ఆంధ్ర జ్యోతి'కి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్ర : జిల్లాలో క్రీడల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి : జిల్లాలో క్రీడల అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. క్రీడాకారుల ఆటతీరును మెరుగుపరుచుకునే విధంగా శిక్షణ ఇస్తున్నాం. అలాలే ఆటగాళ్లకు ఫిట్‌నెస్ ఎంత ముఖ్యమో వారి క్రీడల్లో రాణించడం కూడ అంతే ముఖ్యమనే విధంగా సలహాలను అందజేస్తున్నాం.

ప్ర : జిల్లాలో ఏ క్రీడలపైనే విద్యార్థులు, యువకులు ఆసక్తి చూపుతున్నారు?

అధికారి : జిల్లాలో చాలా మంది విద్యార్థులు, యువకులు ఫుట్‌బాల్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, బాక్సింగ్‌పై ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రీడల్లో వారు బాగా రాణించేందుకు శిక్షణ అందజేస్తున్నాం. ఇటీవలే స్కూల్స్ అండ్‌గేమ్స్ అండర్-14, 15, 17 ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించాం. ఈ పోటీలకు 500 మందికి పైగా హాజరయ్యారు.

ప్ర : జిల్లాలో ఎంత మంది కోచ్‌లు ఉన్నారు? ఎన్ని స్టేడియాలు మంజూరయ్యాయి?

అధికారి : జిల్లాలో ఆయా పాఠశాలలకు సంబంధించి 57 మంది పీఈటీలు పని చేస్తున్నారు. ఇం కా చాలా మంది పీఈటీలను నియమించాల్సి ఉంది. క్రీడలకు సంబంధించి కోచ్‌లకు ప్రత్యేక కోర్సు ఉంటుంది. ఎన్ఐఎస్ కోర్సు పూర్తి చేయడం కోసం కళాశాలలు పాటియాల, బెంగళూర్‌లో ఉన్నాయి. అందులో సర్టిఫికెట్ తీసుకున్నవారు ప్రొఫెషనల్ కోచ్‌లుగా పని చేసే అవకాశాలు ఉంటాయి. చెన్నూర్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి 2.60కోట్లు మంజూరయ్యాయి. స్టేడియంపనులు కొనసాగుతున్నాయి. అదే విధంగా మంచిర్యాలలో స్టేడియం ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. స్థల పరిశీలన జరుగుతోంది.

ప్ర : స్పెషల్ కోచింగ్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నారా?

అధికారి : యేటా సమ్మర్‌కోచింగ్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నాం. అన్ని క్రీడలకు సంబంధించి ఈ కో చింగ్ క్యాంప్‌లు జరుగుతుంటాయి. ఈ క్యాంప్‌ల్లో ప్రధానంగా ప్రత్యర్థి క్రీడాకారులు ఏ విధంగా ఉం టారో క్రీడల్లో మెలకువలు ఇస్తున్నాం. అంతేగాకుండా క్రీడాకారుల ప్రతిభకు పదనుపెట్టే విధంగా శిక్షణ ఇస్తున్నాం. అన్ని పాఠశాలల్లో క్రీడలు నేర్పించే విధంగా చూడాలని పీఈటీలకు సూచించాం.

టీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇ చ్చి వారి సేవలను వాడుకుంటామని పేర్కొన్న నేపథ్యంలో ఆ దిశగా ప్రతిపాదనలు ఖరారు చేసింది. ఈ మేరకు సోమవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఎంఆర్‌పీ, పీఎంపీల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, చైర్మన్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంల సంఘం నేతలతో సమావేశం ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే విధివిధానాలపై చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే దఫా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పని చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలలకు లబ్ధి చేకూర నుంది. శిక్షణ కు జీవో 428 ప్రకారం ప్రభుత్వం రూ.4. 20 కోట్ల బడ్జెట్ కేటాయించింది.



వైద్య శిబిరంలో చికిత్స నిర్వహిస్తున్న సిబ్బంది(ఫైల్)

ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ

● ప్రభుత్వ ఉత్తర్వులు ● జీవో 428 అమలుకు నిర్ణయం ● జిల్లాలో వంద మందికి లబ్ధి

చింతలమానెపల్లి : ఎన్నో ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రజలకు సేవలందిస్తున్నారు. వీరికి ఎలాంటి గుర్తింపు ఇప్పటి వరకు లభించలేదు. అంతే కాకుండా ఎంఆర్‌పీ, పీఎంపీలపై డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసులు, జిల్లా వైద్యాధికారులు దాడులు నిర్వహించి కేసులు పెట్టిన సందర్భాలు సైతం చోటు చేసుకున్నాయి. గ్రామాల్లో స్వల్ప ఆరోగ్య సమస్యలొస్తే బాధితులు ఆర్ఎంపీ, పీఎంపీలనే సంప్రదిస్తారు. వారి సలహాల మేరకు రోగులు మందుల వాడకం చేపడుతారు. వ్యాధి తగ్గని నేపథ్యంలో వారు సూచించన మేరకు ఇతర వైద్యులను సంప్రదిస్తారు. ఇలా గ్రామీణ వ్యవస్థతో అనుబంధం పెంచుకున్న ఆర్ఎంపీ, పీఎంపీల సంఖ్య జిల్లాలో సుమారు 1100 మంది ఉన్నట్లు సమాచారం. జిల్లాలోని ప్రధానంగా మారుమూల మండలాలైన చింతలమానెపల్లి, బెజ్జూరు, పెంచికలపేట, కౌటాల, సిర్పూర్(టి), ఆసిఫాబాద్ డివిజన్‌లోని కెరమెరి, వాంకిడి, జైనూర్ తదితర మండలాల్లో వీరు ఎక్కువగా ఉన్నారు. కాగా ఇంత కాలం పాటు వారికి ఎలాంటి గుర్తింపు లేక పోయింది. ఈ మేరకు ఆ సంఘం సభ్యులు పలుమార్లు తమకు శిక్షణ ఇప్పించడం ద్వారా గుర్తింప ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపీల సేవలను వినియోగించుకునేందుకు వారికి శిక్షణ అందించి సర్టిఫికెట్లు జారీ చేసే దిశగా చర్యలు చేపడుతోంది. అందుకు బడ్జెట్ సైతం విడుదలైంది.

ఆర్ఎంపీ, పీఎంపీలను గుర్తించడం సంతోషకరం..

-అజయ్‌కుమార్, సంఘం జిల్లా అధ్యక్షుడు



గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రజలకు రాత్రనక, పగలనక రోగుల ఇళ్లకు వెళ్లి చికిత్సలు చేస్తున్నారు. కాగా వీరికి ఇంత కాలం పాటు ఎలాంటి గుర్తింపు లేకుండా పోయింది. ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలకకు శిక్ష ణ ఇచ్చి సర్టిఫికెట్లు జా రీ చేస్తామనడం హర్షణీయం.

శిక్షణ ఇస్తే మెరుగైన వైద్యం అందించవచ్చు..

- ఆగాడి సుధాకర్, ఎంఆర్‌పీ వైద్యుడు, కర్జెల్లి



కార్పొరేట్ ఆసుపత్రుల్లో, సర్టిఫైడ్ డాక్టర్ల వద్ద తీసుకున్న శిక్షణతో పేద ప్రజలకు తెలిసిన మేరకు అందించే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయంతో ఆర్ఎంపీ, పీఎంపీలకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ఇంత కాలం నుంచి మేము చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం...

- శంకర్, ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం మండలాధ్యక్షుడు



ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయం. త్వరగా శిక్షణ కార్యక్రమం ప్రారంభించాలి. జిల్లాలో పని చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలందరికి శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఈ నిర్ణయం తీసుకున్న వైద్యాశాఖ మంత్రి లక్ష్మారెడ్డి, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. సభ్యులు సైతం శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి.

ఆధ్యాత్మికం

వినాయకుడు ఏకదంతుడు ఎలా అయ్యాడు...

- గంగారపు వంశీకృష్ణ శర్మ, పూజారి





నస్పూర్ : కార్తవీరుడితిని వధించిన అనంతరం పరశురాముడు తన గురువైన పరమ శివుడని దర్శించుకోవాలని కైలాసం వెళ్లాడు. ఆ సమయానికి శివ పార్వతులు ఏకాంతంలో ఉంటారు. బయట కాపలా కాస్తున్న గణపతి పరశురాముడిని లోనికి వెళ్లకుండా అడ్డగించాడు. దీంతో పరశురాముడు ఆగ్రహిస్తాడు. ఈ దిక్కారంతో గణేషుడు తన తొండంతో పరశురాముడిని పైకెత్తిపడేస్తాడు. ఆగ్రహించిన పరశురాముడు తన చేతిలోని గొడ్డలిని గణపతిపైకి విసరగా ఒక దంతానికి తగిలి అది ఊడిపోతుంది. ఆ చప్పుడుకు ఉలికి పడిన పార్వతి, పరమేశ్వరులు బయటకు వచ్చి చూడగా నెత్తురుతో ఉన్న బాల గణపతి కనిపిస్తాడు. దీంతో ఆయనను ఎత్తుకొని పార్వతి పరశురాముడిని తీవ్రంగా మందలించింది. తన వల్ల కలిగిన అపరాదాన్ని మన్నించమని పరశురాముడు శివ, పార్వతులను వేడుకుంటాడు. ఒక దంతం పోగొట్టుకున్నందున ఆ నాటి నుంచి ఏకదంత గణపతిగా గణపతి పేరు పొందాడు.

Employee Voice

ఉద్యోగి వాయిస్

డీఎస్సీ వెంటనే ప్రకటించాలి

- టీయూటీఎఫ్ జిల్లా అద్యక్షుడు లింగంపెల్లి ప్రేంరావు



మందమర్రి : టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తునేళ్నా డీఎస్సీ ప్రకటించకపోవడం సరైంది కాదు. వెంటనే డీఎస్సీ ప్రకటించాలి. ఉమ్మడి సర్వీస్ రూల్స్ ప్రక్రియ చేపట్టి అమలు చేయాలి. సర్వీస్ రూల్స్ అమలులోకి వస్తేనే పదోన్నతులు లభిస్తాయి. కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నఉపాధ్యాయ పోస్టులు కూడా భర్తీ అవుతాయి. చాలా మందికి జూనియర్ లెక్చరర్ ప్రమోషన్‌లు వస్తాయి. కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్నా బోజన పథకం పకడ్బందీగా అమలు చేయడం లేదు. కొన్ని పాఠశాలల్లో ఇంకా దొడ్డు బియ్యం భోజనమే పెడుతున్నారు. మధ్యాహ్నా బోజన నిర్వాహకులకు సక్రమంగా బిల్లు రాకపోవడంతో వారు సైతం ఇబ్బందులు పడుతున్నారు. రేషనలైజేషన్ పేరుతో పది మంది విద్యార్థులు కూడా లేరనే సాకుతో పాఠశాలలను మూసివేసే విధానాన్ని మానుకోవాలి. తండాల్లో ఉన్న ఐటీడీఏ పాఠశాలలను కూడా తొలగిస్తున్నారు. పాఠశాలల తొలగింపునకు వ్యతిరేకంగా తమ సంఘం ఉద్యమాలకు ఏర్పాట్లు చేస్తుంది.

విద్యార్థిని చితకబాదిన పీఈటీ..

రహస్యంగా విచారించిన అధికారులు

చెన్నూర్: చెన్నూర్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థినిని పీఈటీ రేష్మా చితకబాదిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాలుగు రోజుల క్రితం విద్యార్థినిని పీఈటీ రేష్మా ఆకారణంగా చితకబాదిన విషయంపై జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి, అసిస్టెంట్ రీజనల్ కోఆర్డినేటర్ డేవిడ్ చంద్రశేఖర్‌లకు ఫోన్‌లో సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న వారు బుధవారం చెన్నూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రహస్యంగా విచారణ జరిపారు. అయితే హాస్టల్‌కు సంభందించి ఇన్‌చార్జి బాధ్యతల విషయంలో ప్రిన్సిపాల్, పీఈటీల మధ్య విభేదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే విద్యార్థినిని చితకబాదిన విషయం ఉన్నత అధికారులకు తెలియడంతో వారు సైతం ఎవరికీ చెప్పకుండా విచారణ జరుపడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరో వైపు గురుకులంలో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదనే విషయం సైతం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ విచారణలో బయటపడింది. బుధవారం మెనూ ప్రకారం చికెన్ పెట్టాల్సి ఉన్నప్పటికీ పప్పు వడ్డిం చడం పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిశీలన జరుపుతున్న సమయంలో విద్యార్థులకు కూరలు సరిపోక పోవడంతో అప్పుడే అదనంగా కూరలు వండడంతో నిర్వహకులపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.


కూరగాయలను పరిశీలిస్తున్న రీజనల్ కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం..

రీజనల్ కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి

చెన్నూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినిని పీఈటీ చితక బాదిన ఘటన పై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రీజనల్ కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి అన్నారు. ఆమె బుధవారం గురుకుల పాఠశాలను సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. గురుకులంలో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పాఠశాలలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మంచి ఫలితాలకు కృషి చేయాలని కోరారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గురుకులంలో ఉన్న సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తానని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట రీజనల్ కోఆర్డినేటర్ డేవిడ్ చంద్రశేఖర్, చెన్నూర్, మందమర్రి గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు స్వరూపరాణి, శ్రీనివాస్ లు ఉన్నారు.

అనాథలను ప్రతి ఒక్కరూ చేరదీయాలి

● పోలీసులు, జర్నలిస్టులు సహాయం చేయడం హర్షణీయం
● డీసీపీ జాన్‌వెస్లీ


స్వచ్ఛంద సంస్థలకు దుస్తులను అందజేస్తున్న డీసీపీ జాన్‌వెస్లీ

మంచిర్యాల క్రైం: అనాథలను చేరదీయడం ప్రతీ ఒక్కరు బాధ్యత గా తీసుకోవాలని డీసీపీ జాన్‌వెస్లీ అన్నారు. జనవరిలో పోలీసులు, జర్నలిస్టులు అనాథల సహాయార్థం నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్‌లో భాగంగా రూ. 2 లక్షల విలువ గల వస్తువులను కొనుగోలు చేసి స్వఛ్ఛంద సంస్థలకు బుధవారం ఎఫ్‌సీఏ ఫంక్షన్‌హాల్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్బంగా డీసీపీ మాట్లాడుతూ పోలీసులు, జర్నలిస్టులు విరాళాలు సేకరించి అనాథలకు సహాయం అందించడం హర్షణీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి అనాథలకు సహాయం అందించాలన్నారు. సాయి అంధుల పాఠశాల, తెలంగాణ వికలాంగుల ఆవాస కేంద్రం, వృద్ధాశ్రమం, రెడ్‌క్రాస్ సొసైటీకి కావాల్సిన దుస్తులు, వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ చెన్నయ్య, రూరల్, మంచిర్యాల ఇన్‌చార్జి సీఐ ప్రమోద్‌రావు, ఎస్సై ఆకుల అశోక్, జర్నలిస్టులు దేవరాజ్, ఉమేష్, రాజు పటేల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పసికందును పడేసిన గుర్తు తెలియని వ్యక్తులు


పసికందు

బెజ్జూరు: మండలంలోని సలుగుపల్లి గ్రామ సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు పసిగుడ్డును వదిలి పెట్టి వెళ్లారు. సులుగుపల్లి గ్రామంలో బుధవారం ఉదయం ముళ్ల పొదళ్లలో మగబిడ్డ ఏడుస్తూ కనిపించడంతో గ్రామస్థులు, పోలీసులు, ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో తహసీల్దార్ రఘునాథ్, ఎస్సై శివప్రసాద్, ఎంపీడీఓ తోటాజీలు అక్కడికి చేరుకొని విచారణ జరిపారు.

శిశు గృహానికి పసిపాప అప్పగింత: డీడబ్ల్యూవో సావిత్రి

ఆసిఫాబాద్‌రూరల్: బెజ్జూర్ మండలం సుల్గుపల్లి గ్రామంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు పడవేసిన శిశువును ఆదిలాబాద్‌లోని శిశుగృహకు అప్పగించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారిణి సావిత్రి పేర్కొన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సీడీపీఓ వనజ, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త కవిత, ఆయా శకుంతలలు 108 వాహనంలో శిశువును సిర్పూర్(టి) ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం ఆసిఫాబాద్‌కు తీసుకు వచ్చినట్లు ఆమె పెర్కొన్నారు. ఈ మేరకు శిశువును ఆదిలాబాద్‌లోని శిశు గృహకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు.

45 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


వాంకిడిలో పట్టుబడిన బియ్యం వద్ద అధికారులు


కాగజ్‌నగర్‌లో పట్టుకున్న బియ్యం

రెబ్బెన: జిల్లాలోని రెబ్బెన, వాంకిడి మండల కేంద్రాలలో సుమారు 45 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. రెబ్బెన మండల కేంద్రం నుంచి బుదవారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని తహసీల్దార్ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. రామగిరి ప్యాసింజర్‌లో మహారాష్ట్రకు తరలిస్తున్న 23 బస్తాల (21.38 క్వింటాళ్లు) బియ్యంతో పాటు రెండు ఆటోలలో మంచిర్యాల నుంచి వాంకిడికి తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భం గా ఆటో (ఏపీ 1యూ 9708, ఏపీ 15డబ్ల్యు 1727) లను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి పట్టుకున్న బియాన్ని స్థానిక డీలర్ వి.రాజమణి ఆధీ నంలో ఉంచామని తహసీల్దార్ తెలిపారు. ఈ తనిఖీలలో ఆర్‌ఐ అశోక్‌చౌహాన్, వీఆర్‌వో ఉమ్ లాల్, రాజు, జమీర్, ధర్మయ్య, వినోద్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో..

వాంకిడి: మండల కేంద్రంలో బుధవారం ఇద్దరు వ్యాపారుల ఇళ్లల్లో ఉదయం రెవెన్యూ అధికారులు ఆకస్మిక దాడులు చేసి 23.50 కింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి టి.సత్యనారాయణ తెలిపిన ప్రకారం... మండల కేంద్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుపుతున్నట్లు వచ్చిన సమాచారంతో జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం లతీఫ్‌ఖాన్, యూనుస్‌ల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు.

తనిఖీల్లో లతీఫ్ ఖాన్ ఇంట్లో తరలించేందుకు సిద్ధంగా వ్యాన్‌లో ఉన్న 20 క్వింటాళ్ల బియ్యం, యూనుస్ ఇంట్లో నిల్వ ఉన్న 3.50 క్వింటాళ్ల బియ్యం స్వాధీనపర్చుకున్నారు. ఇద్దరిపై 6ఏ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ తనిఖీల్లో వాంకిడి తహసీల్దార్ మల్లికార్జున్, గిర్దావార్ దౌలత్‌రావు, వీఆర్‌వో కనకేశ్వర్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్: మహారాష్ట్రకు మంగళవారం రాత్రి రైళ్లలో అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని 6ఎ కింద కేసు నమోదు చేసినట్టు తహసీల్దార్ రాంమోహన్ రావు తెలిపారు. ఈ దాడుల్లో చింతల మానేపల్లి తహసీల్దార్ ప్రకాష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నట్టు ఆయన పేర్కొన్నారు.

మట్టి విగ్రహాలు ప్రతిష్టించాలని
విద్యార్థుల ర్యాలీ

సిర్పూర్(టి): గణేష్ నవరాత్రుల సందర్భంగా మట్టి వినాయకులను ప్రతిష్టించాలని కోరుతూ సిర్పూర్(టి) ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మండల కేంద్రంలోని పలు వీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రసాయనాలతో కూడిన విగ్రహాలను ప్రతిష్టించడంతో నీరు కలుషితమవుతుందని, మట్టి వినాయకులను ప్రతిష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ నిర్వహకులు తిరుపతి, బాపన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఆసిఫాబాద్: కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా డీపీఆర్‌ఓ వైఖరికి నిరసనగా గురువారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ అబ్దుల్ రహెమాన్ తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేత

జన్నారం: మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన చిట్యాల మల్లయ్య, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలంలోని రేవోజీపేట్ గ్రామానికి చెందిన తాటికొండ లింగయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆంధ్రాబ్యాంక్‌లో వారిద్దరు ఖాతాదారులు కావడంతో ఆంధ్రాబ్యాంక్ బీమా పథకంలో ఒక్కొక్కరికి లక్ష రూపాయలు మంజూరయ్యాయి. బ్యాంక్ మేనేజర్ సైదయ్య మృతుల కుటుంబీకులు చిట్యాల స్వరూప, తాటికొండ భూమక్కలకు చెక్కులను బుధవారం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంక్‌లో ఖాతాదారులైన ఇద్దరికి బ్యాంకు బీమా చేసిందని, బీమా డబ్బులను కుటుంబీకులకు అందజేసినట్లు తెలిపారు.

అనుమతి లేని అయిదు వాహనాల సీజ్


సీజ్ చేసిన వాహనాలు

బెజ్జూరు: బెజ్జూరు, పెంచికలపేట మండలాల్లో ఎలాంటి పత్రాలు లేకుండా నడుపుతున్న అయిదు వాహనాలను బుధవారం సీజ్ చేసినట్లు ఆసిఫాబాద్ ఆర్టీవో శ్యాంనాయక్ తెలిపారు. గ్రామాల్లో తనిఖీ చేపట్టగా ఒక్క ట్రాక్టర్, మూడు ఆటోలు, ఒక ట్రాలీ పట్టుబడగా సీజ్ చేశామని, పట్టుబడిన మరో మూడు వాహనాలకు జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. వాహన పత్రాలు లేని వాహనాలను నడిపించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆర్టీవో హెచ్చరించారు.

ఆంధ్రజ్యోతి
మంచిర్యాల
4
మంచిర్యాల । గురువారం 24 ఆగస్టు 2017
మంచిర్యాల । దండేపల్లి । లక్షెట్టిపేట । నస్పూర్ । హాజీపూర్ । జన్నారం

ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల రూరల్ : హాజీపూర్ మండలంలోని ముల్కల్ల, హాజీపూర్ గ్రామాల్లో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం గ్రామసభలను నిర్వహించారు. అనంతరం లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్ రావు, వైస్ ఎంపీపీ మందపెల్లి శ్రీనివాస్, సర్పంచ్‌లు ఆకుతోట సత్తమ్మ, శంకరమ్మ, పంచాయతీ కార్యదర్శి కల్వల సమ్మిరెడ్డి, ఉపసర్పంచ్‌లు బెడ్డల సత్తయ్య, రాజయ్య, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్

నస్పూర్: మండలంలోని సీసీసీలోని లక్ష్మినగర్‌లో మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎనిమిదో వార్డుకు చెందిన ప్రజలు, కాంగ్రెస్ నాయకులు బుధవారం నీటి ట్యాంక్ వద్ద నిరసనకు దిగారు. నీటి సమస్యను పరిష్కరించడంలో పంచాయతీ పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మహిళలు ఆరోపించారు. లక్ష్మినగర్, ప్రశాంత్‌నగర్, సుభాష్‌నగర్, గాంధీనగర్ ఏరియాలకు గోదావరి నీటి సరఫరా ఇదివరకే చేయగా కొన్ని రోజుల నుంచి నీరురాక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. పలు మార్లు అధికారులకు చెప్పినప్పటికి ఏమాత్రం స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో స్థానిక వార్డు సభ్యురాలు రౌతు రజిత, కాంగ్రెస్ నాయకులు కొండ్ర లింగయ్య, బూర రవిందర్, ప్రేంసాగర్, రాజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బురద రోడ్డుపై నాటు వేసి నిరసన


బురద రోడ్డుపై నాటు వేసి నిరసన తెలుపుతున్న విద్యార్థులు, బీజేపీ నాయకులు

మంచిర్యాల రూరల్ : హాజీపూర్ మండలంలోని రాపల్లి, నర్సింగాపూర్ గ్రామాలకు సంబంధించిన రోడ్డు నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ బుధవారం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బురద రోడ్డుపై నాటు వేసి విద్యార్థులు, యూత్ సభ్యులు, బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి, యూత్ అద్యక్షుడు అశ్విన్‌రెడ్డి మాట్లాడారు. రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరై రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల రోడ్డు నిర్మించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు నరేష్, హరీష్, సంతోష్, వంశి, రాకేష్, బొలిశెట్టి తిరుపతి, మహేష్, వెంకటేష్, సతీష్ పాల్గొన్నారు.

పాఠశాలకు భవనం కేటాయించాలని వినతి

మంచిర్యాల రూరల్ : హాజీపూర్ మండలంలోని రాపల్లి గ్రామంలో గల ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలకు భవనం కేటాయించాలని మంచిర్యాల జిల్లా ఉప విద్యాధికారి మహ్మద్ అబ్దుల్లాకు బీజేపీ నాయకులు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి మాట్లాడారు. పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదవ తరగతి నిర్వహిస్తున్నప్పటికి భవనం లేకపోవడంతో విద్యార్దులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎల్లంపల్లి ముంపు గ్రామం, రాపల్లి అయినందున ప్రాథమిక పాఠశాలకు పూర్తి స్దాయి భవనం కేటాయించాలని, గతంలో కేటాయించిన భవనాన్ని తహసిల్దార్ కార్యాలయానికి వినియోగిస్తున్నారని తెలిపారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యధర్శి తిరుపతి, నాయకులు ఊట్నూరి రాజనర్సు, బాపు, హనుమాండ్ల శ్రీనివాస్, గూడ గట్టయ్య, ఏ అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

నల్ల రిబ్బన్‌లతో సెర్ప్ ఉద్యోగుల నిరసన

మంచిర్యాల రూరల్ : సెర్ప్‌లో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు, అకౌంటెంట్‌ల సమస్యలపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం ఉద్యోగులు నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సెర్ప్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడారు. దశాబ్ద కాలంగా సెర్ప్‌లో పని చేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత కల్పించకపోవడం సరికాదన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఉద్యోగులకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని వెంటనే అమలు చేయాలని, కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం బాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగుల సంఘం అద్యక్షులు బండి కిరణ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఆనంద్‌బాబు, కార్యధర్శి నరేష్, సహాయ కార్యధర్శి అశోక్, కోశాధికారి తిరుమల పాల్గొన్నారు.

మట్టి గణపతే..మహా గణపతి

● మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పూజించాలి ● గ్రామాల్లో విద్యార్థుల అవగాహన ర్యాలీలు

దండేపల్లి: నేషనల్ గ్రీన్‌కోర్స్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 'మట్టి గణపతే.. మహాగణపతి' అనే నినాదంతో మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ దండేపల్లి మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల విద్యాలయం, స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు బుధవారం గ్రామంలో మట్టి వినాయకులతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయుల సూచన మేరకు మట్టితో వినాయకులను తయారు చేశారు. కార్యక్రమంలో దండేపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పాండురంగప్ప, కస్తూర్బా విద్యాలయ ప్రత్యేక అధికారి మంజుల, వివిధ పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.


దండేపల్లిలో ఫ్లకార్డులతో ఉన్నత పాఠశాల విద్యార్థుల ర్యాలీ, కస్తూర్బాలో మట్టి వినాయకులను తయారు చేసిన బాలికలు

● జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో..

దండేపల్లి: వినాయక చవితి సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి వినాయకులను ప్రతిష్ఠించి మనమందరం ఈ విగ్రహలతోనే పండగ జరుపుకోవాలని జైభారత్ సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎంఏ సలీం, పర్యావరణ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు గోళ్ల రాజమల్లు పిలుపునిచ్చారు. మట్టి విగ్రహలను ప్రతిష్ఠించేలా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జై భారత్ ముద్రించిన ప్రచార పోస్టర్‌లను బుధవారం దండేపల్లిలో అవిష్కరించారు. కార్యక్రమంలో జైభారత్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లతీఫ్, ఏఎంసీ వైస్ చైర్మన్ శంకర్‌రావు, కస్తూర్బా విద్యాలయ ఎస్‌వో మంజుల, నాయకులు సత్యం, అశోక్, రమేష్ లింగారెడ్డి, ఉదయ్, సుగుణాకర్, నాయకురాలు సుద్దాల జ్యోతి ఉన్నారు.

జన్నారంలో..

జన్నారం : వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ఉపయోగించాలని బుధవారం మండల కేంద్రంలో స్లేట్ పాఠశాల, జయరాణి పాఠశాల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలతో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్లేట్ పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల ఒక రోజు దేశవ్యాప్త సమ్మె


దండేపల్లిలో ఆందోళన చేస్తున్న పోస్టల్‌ఉద్యోగులు

దండేపల్లి: పోస్టల్ ఉద్యోగుల ఒకరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం దండేపల్లి పోస్టఫీస్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా పోస్ట్‌మాస్టర్ భూక్య సదర్‌లాల్, ఎన్‌ఎఫ్‌పీఈ మంచిర్యాల బ్రాంచి పోస్టల్ ఉద్యోగుల సంఘం అసిస్టెంట్ కార్యదర్శి లక్కం కిరణ్‌కుమార్ మాట్లాడుతూ జీడిఎస్ పే కమిటిని వెంటనే కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 8 గంటల పని దినం కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసమే ఒకరోజు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని నిరసన చేపట్టామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్‌కే దవూద్‌ఖాన్, వివిధ గ్రామాల బీపీఎంలు, సిబ్బంది ఉన్నారు.

● లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట(దండేపల్లి): న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఒకరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా లక్షెట్టిపేట పట్టణంలో పోస్టల్ ఉద్యోగులు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌పీఈ జిడిఎస్ అధ్యక్షుడు అన్నం రమేష్, ఉపాధ్యక్షుడు అంకతి మల్లయ్య, నాయకులు రామకృష్ణ, చెంగల్‌రావు, భూమయ్య, నారాయణ, లక్ష్మణ్, రామన్న, మల్లయ్య తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

● లక్షెట్టిపేట ఏఎంసీ చైర్మన్ బియ్యాల తిరుపతి

దండేపల్లి: ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బియ్యాల తిరుపతి అన్నారు. దండేపల్లి మండలం లింగాపూర్‌లో నిర్మిస్తున్న మార్కెట్ యార్డు గోదాం నిర్మాణ పనులను బుధవారం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ రైతుకు అండగా ఉండేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ పరిధిలోని లింగాపూర్ స్లబ్ మార్కెట్ యార్డు గోదాంల నిర్మాణం పనులను ఖరీఫ్‌లోగా పూర్తి చేసి రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో దండేపల్లి వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, సహకార సంఘం చైర్మన్ గడ్డం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగయ్య, సర్పంచ్‌లు శ్రీనివాస్, భూమయ్య, ఎంపీటీసీ నారాయణ ఉన్నారు.


గోదాంల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్

● విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్..

దండేపల్లి: ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుంటేనే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బియ్యాల తిరుపతి అన్నారు. బుధవారం దండేపల్లి మండలం లింగాపూర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు రూ. 22వేల విలువ గల మధ్యాహ్న భోజనం ప్లేట్స్, గ్లాస్‌లను విరాళంగా వైస్ ఎంపీపీ, పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ ఆకుల రాజేందర్, సహకార సంఘం చైర్మన్ గడ్డం శ్రీనివాస్, గూడెం ఎంపీటీసీ ముత్తె నారాయణ, నాయకుడు నెల్కి సుభాష్‌లు ఇవ్వగా వీటిని మండల ప్రజాప్రతినిధులు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భూమయ్య, శ్రీనివాస్, నాయకులు లింగన్న, రవి, శ్రీనివాస్, రాజన్న, వెంకటేష్, శివలాల్, మహేష్, అంజన్న ఉన్నారు.

గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్టు

కోల్‌సిటీ: గోదావరిఖనిలో గంజాయి అమ్ముతున్న మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన బందం శివను బుధవారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.30వేల విలువ చేసే మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ చెప్పారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల రాజీవ్‌నగర్‌కు చెందిన శివ ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోకపోవడం, డబ్బుల సంపాదించడం కోసం గంజాయి అమ్మడానికి అలవాటు పడ్డాడన్నారు. సమావేశంలో ఎస్‌ఐ రమేష్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ రాములుగౌడ్, సదానందం, ఏలియా, జంయ్య పాల్గొన్నారు.

తెలుగు పండిట్‌లకు శిక్షణ

నస్పూర్ : నస్పూర్ మండల కేంద్రంలో బుధవారం పాఠశాల సముదాయంలో తెలుగు కాంప్లెక్సింగ్ నిర్వహణపై నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్, లక్షెట్టిపేట, భీమారం, జైపూర్ మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు తెలుగు భాష బోధకులకు తెలుగు కాంప్లెక్సింగ్ ద్వారా "కొత్తబాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో 40 మంది తెలుగు భాష బోధకులు అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయులు పాల్గొనగా రిసోర్స్ పర్సన్‌గా గురిజాల వేణుగోపాల్‌రావు, తాడోజు సత్యనారాయణ ఉన్నారు. కార్యక్రమంలో నస్పూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, సత్యనారాయణచారి, మహేందర్‌రెడ్డి వర్మ, సంతోష్‌కుమార్, నీలిమాదేవి, రాజేశ్వరి, సంధ్యారాణి, హనుమయ్య పాల్గొన్నారు.

'సీపీఎస్‌ను రద్దు చేయాలి'

దండేపల్లి: ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు కొత్తగా అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానంను ప్రభుత్వం పునరుద్దరించాలని సీపీఎస్ ఉద్యోగ ,ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు గట్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలవత్ భిక్షపతినాయక్ డిమాండ్ చేశారు.

క్యాతన్‌పల్లి రైల్వే బ్రిడ్జిపై నిర్లక్ష్యం ఎందుకు..?

● మండల సమావేశంలో ప్రశ్నించిన ఎంపీటీసీ సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బొలిశెట్టి కనకయ్య

మందమర్రి రూరల్: మండలంలోని రామకృష్ణాపూర్‌లోని క్యాతన్‌పల్లి రైల్వే ఫైఓవర్ బ్రిడ్జిని ఎప్పుడు పూర్తి చేస్తారని ఎంపీటీసీ సభ్యులు పానుగంటి భానుదాస్, రాజయ్య, వనం సత్యనారాయణలు సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు. మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ బొలిశెట్టి కనకయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా వ్యవసాయ అధికారిణి సుజాత తన ప్రగతిని చదివినిపిస్తుండగా ఎంపీటీసీ సభ్యులు లేచి నిలబడి గత సమావేశాల్లో క్యాతన్‌పల్లి రైల్వే ఫైఓవర్ బ్రిడ్జిపై ఆర్డీవో ప్రతాప్ చరవాణిలో మాట్లాడి వారం రోజుల్లో సమస్యలను పరిష్కారిస్తానని చెప్పారని, కాని ఇంత వరకు సమస్య పరిష్కారం కాలేదని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఫైఓవర్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గంటల తరబడి రైల్వే గేట్ వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. గత 13 సమావేశాలల్లో చేసిన తీర్మాణాల్లో ఎన్ని సమస్యలు పరిష్కరించారో చెప్పాలని సభ్యులు ప్రశ్నించారు. సభకు తహసీల్దార్ పశువైద్యాధికారి రాకపోవడంపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సబ్సిడీ కింద రైతులకు అందజేస్తున్న ట్రాక్టర్లను వ్యవసాయ శాఖ ఎవరికి ఇచ్చిందో వారి పేర్లను వెల్లడించాలని సభ్యులు డిమాండ్ చేయగా సంబంధిత అధికారి సుజాత వివరాలను అందిస్తామని తెలిపారు. ఎంఈవో జాడి పోశయ్య ఎంఆర్ టీకాలపై మాట్లాడుతుండగా సభ్యులు కలుగ జేసుకొని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులకు అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, ప్రోటో కాల్ పాటించడంలేదని, గతంలో పలు సమావేశాల్లో చెప్పిన అధికారులు మారడం లేదని సభ్యులు మండిపడ్డారు. ఎంపీపీ కనకయ్య సభ్యులకు సర్ది చెప్పి ఇక ముందు అధికారులు, ప్రజా ప్రతినిధులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని సూచించారు. మందమర్రి మండలంను విద్యుత్ శాఖ అధికారులు బెల్లంపల్లి డివిజన్‌లో కలపాలని చూస్తున్నారని, ప్రస్తుతం ఉన్నట్లుగానే మంచిర్యాల డివిజన్‌లోనే కొనసాగించాలని అన్నారు. సారంగపల్లి గ్రామ పంచాయతీలోని తుర్కపల్లిలో అంగన్‌వాడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నాలుగు సంవత్సరాలుగా అధికారులకు విన్నవిస్తున్న గ్రామంలో సెంటర్‌ను ఏర్పాటు చేయడం లేదని సారంగపల్లి గ్రామ సర్పంచ్ మనోహర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సెంటర్ లేకపోవడంతో గర్భిణులకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందడం లేదని తెలిపారు. వెంకట్రాపూర్ నుంచి ఆర్కే5 గని వరకు ఉన్న రోడ్డు పూర్తిగా చెడిపోయిందని గత సమావేశంలోనే తెలిపానని కాని ఇంత వరకు సమస్య పరిష్కారం కావడం లేదని సర్పంచ్ సూరమ్మ తెలిపారు. గ్రామస్థులు తనను పంచాయతీ కార్యాలయంలో బంధించారని, చులకనగా చూస్తున్నారని వెంకటాపూర్ రోడ్‌ను బీటీ రోడ్‌గా మార్చాలని అందుకోసం కోటిన్నర నిధులు విడుదల చేయాలని సమావేశంలో తెలిపారు. స్పందించిన ఎంపీపీ ప్రస్తుతం మండల నిధుల నుండి రూ. 2లక్షలు మంజూరు చేస్తామని తెలిపిన ఆమె సంతృప్తి చెందక సమావేశం నుంచి వెళ్లిపోయింది. రామకృష్ణాపూర్‌లో మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, క్యాతన్‌పల్లి గ్రామ పంచాయతీలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సభ్యులు ప్రశ్నించారు. స్వచ్ఛభారత్‌లో చేపట్టే మరుగుదొడ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని స్వచ్ఛభారత్ జిల్లా అధికారి రాహుల్ సభ్యులకు సూచించారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఎంపీటీసీ కుమారస్వామి వైద్య సిబ్బందిని కోరారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ ఆరోపిస్తూ సమావేశం నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంభగోని సుదర్శన్‌గౌడ్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, మరియు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

చెన్నూర్: ఎస్సీ కార్పోరేషన్ పథకం కింద దరఖాసు చేసుకున్న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్లేశ్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల వారిగా ఈ నెల 29న గంగారం, కొమ్మెర, పొక్కూర్ 30న చింతలపల్లి, కత్తెరశాల, అంగ్రాజుపల్లి, దుగ్నెపల్లి, సుందరశాల 31న చెన్నూర్ వచ్చే నెల 5న అస్నాద, చాకెపల్లి, నాగాపూర్, సోమనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు ఓరిజనల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన కోరారు.

'మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి'

మందమర్రి రూరల్: మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కార్యదర్శి రాయలింగు మాట్లాడుతూ జేఏసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అధికారుల వద్దకు వెళ్తే చర్చలు జరగకుండా హైదరాబాద్‌లో అధికారులు అడ్డుకున్నారని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని కాంట్రాక్ట్ కార్మికులకు పెంచిన విధంగానే వేతనాలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని పేర్కొన్నారు. జీఓ నెంబర్ 14 అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న రాజం, ఐలయ్య, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

'మట్టి' గణపతులే ముద్దు

● విగ్రహాలతో ర్యాలీ నిర్వహించిన పలు పాఠశాలల విద్యార్థులు

కోటపల్లి: పర్యావరణానికి హాని కల్పించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారెస్ రసాయనాలతో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్టించవద్దని మట్టి గణపతులే ముద్దంటూ బుధవారం కోటపల్లిలో మోడల్ స్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ ఆషధ్వర్యంలో విద్యార్థులు మట్టితో మణపతి విగ్రహాలను తయారు చేసి గ్రామంలోని వీదుల గుండా ర్యాలీ చేపట్టారు. బాలికలు ఇంటింటికి తిరిగి మహిళలు బొట్టు పెడుతూ మట్టిగణపతుల ప్రశస్త్యాన్ని తెలియజేశారు. మరోవైపు ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలల విద్యార్థులు కూడా గ్రామంలో ర్యాలీ చేపట్టి మట్టి గణపతులను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జగన్, హెచ్‌ఎంలు వెంకటేశ్వర్, వసంత, పీడీ రాంమోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్దినిలు బుధవారం మట్టి వినాయకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 27న గణపతి ఉత్సవాల సందర్భంగా ప్రతీ ఒక్కరు మట్టి వినాయకులనే పూజించాలంటూ స్ధానిక పాఠశాల నుంచి కోల్ బెల్ట్ రోడ్డు మీదుగా ఆయా కాలనీల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయురాలు పద్మ, శాంఖరిలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని కలర్స్‌తో తయారు చేసిన విగ్రహాలను పూజించడం ద్వారా జల చరాలు చనిపోతాయి. మట్టి విగ్రహాలను నిమజ్జనం చేయడం ద్వారా అవి మట్టిలో కలిసి పోతాయని, దీని వల్ల ఎవరికి ఎలాంటి హానీ ఉండదన్నారు. ప్రజల్లో చైతన్యం చేయడం కోసమే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు.

మందమర్రి రూరల్: మండలంలోని పొన్నారం గ్రామంలో బుధవారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల బృందం మట్టి వినాయకులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జాడి పోశయ్య మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని ప్రతిష్టించే విగ్రహాలను మట్టితో చేసినవే పూజించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారస్‌తో తయారు చేసిన పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని, రసాయనాలతో వాతావరణం కలుషితం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు మట్టి విగ్రహాలనే ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సమ్మయ్య, మధుబాబు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్: గ్రామస్థులు మట్టి వినాయకులనే పూజించాలని మండలంలోని సుద్దాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మట్టి వినాయకులను తయారు చేసి గ్రామస్థులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల హెచ్‌ఎం బిల్ల తిరుపతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మట్టి గణపతులతో ర్యాలీ నిర్వహిస్తున్న మోడల్‌స్కూల్ విద్యార్థులు

సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలి

● వ్యవసాయ సహాయ సంచాలకుడు సురేశ్‌కుమార్

జైపూర్: పంటల సాగులో సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని చెన్నూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు సురేశ్‌కుమార్ పేర్కొన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతితో కలిసి మండల పరిధి శివ్వారం గ్రామంలో సమగ్ర సేంద్రియ వ్యవసాయం చేస్తున్న తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ పంట పొలాలను ఆయన పరిశీలించారు. దేశీయ వరి రకాలైన కాలాభట్టీ, దుదేశ్వర్, రాణికంద, రత్నచోది, జీలకర్ర సాంబ వంటి రకాలు, పండ్ల రకాలు సాగు చేస్తున్న, సేంద్రియ విధానాలు, పొలం గట్లపై కంది సాగు దేశీయ కూరగాయల సాగు, జల సంరక్షణ విధానాలు, పండ్ల తోటల్లో సేంద్రియ మల్చింగ్ విధానాలు పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అఖిల్ పాల్గొన్నారు.

వసతి గృహ సమస్యలపై ఎంపీడీవో విచారణ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

కోటపల్లి: సంక్షేమం కరువు శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించి బుధవారం ఎంపీడీవో ఎంఏ అలీం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఇప్పటికే తహసీల్దార్ మధుసూదన్ విచారణ జరపగా, తాజాగా ఎంపీడీవో జరిపిన విచారణలో విద్యార్థులు సమస్యలు గోడు తెలిపారు. శిథిలమైన భవనం, వర్షం పడితే గదుల్లోకి నీరు చేరడం, పారిశుధ్యం, సరిపోని మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి ఇబ్బందులు, స్థానికంగా ఉండని వార్డెన్, మెనూ ప్రకారం అందని భోజనం తదితర సమస్యలను ఎంపీడీఓకు విద్యార్థులు తెలపగా దీనిపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ

చెన్నూర్: మండలంలోని ఎనగుట్ట ప్రభుత్వ పాథమిక పాఠశాలలో బుధవారం పట్టణానికి చెందిన వొల్లాల మహేష్ అనే దాత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్‌లు, పెన్సిళ్లు, పెన్నులతో స్టేషనరి సామాగ్రిని ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల హెచ్‌ఎం పుట్ట శ్రీనివాస్, ఉపాధ్యాయుడు పవన్‌కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

వీగిన అవిశ్వాస తీర్మానం

మందమర్రి రూరల్: మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్ శ్రీనివాస్‌పై మరో వార్డు సభ్యుడు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా బుధవారం అది వీగిపోయింది. ఈ విషయమ్మై పరిశీలనకు వచ్చిన ఆర్డీఓ శ్యామల దేవి, వీఆర్వో తిరుపతిలు అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ప్రకటించారు. అవిశ్వాస తీర్మానానికి ఇద్దరే సభ్యులు రావడంతో అది వీగిపోయింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి అవిశ్వాస తీర్మానాలు మరో సారి ప్రవేశపెట్టవద్దని సూచించారు.

'కస్తూర్బా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి'

చెన్నూర్: పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డూర్కె మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో రెగ్యులర్ ఎస్‌వో ను నియమించాలని అలాగే 6 నుంచి 10 వతరగతి విద్యార్థులకు రెగ్యులర్ ఇంగ్లీషు, బయో సైన్సు టీచర్ లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల విద్యాధికారి రాధాక్రిష్ణమూర్థికి అందజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి అరిగెల మహేష్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

'విద్యుత్ మోటర్ మరమ్మతు చేయించాలి'

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి పట్టణంలోని బస్తీలో బాలికల సమీకృష్ణ వసతి గృహంలో చెడిపోయిన విద్యుత్ మోటర్ మరమ్మతు చేయించాలని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని రాజనర్సు తెలిపారు. బుధవారం వసతి గృహాన్ని సందర్శించిన ఆయన విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సమీక్షించి సమీకృత బాలికల వసతి గృహంలో తాగునీటి వసతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు కారస్ల యాదగిరి, మహిళా అధ్యక్షురాలు మద్దెల తిరుమల, నాయకులు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

రద్దు చేసిన పింఛన్లను పునరుద్ధరించాలి

● మండల సమావేశంలో సభ్యుల డిమాండ్

● సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎంపీపీ హామీ



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుబాష్‌రావు

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి మండలంలో వివిధ గ్రామాలకు చెందిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సంబంధించిన దాదాపు 500 పింఛన్లను ప్రభుత్వం రద్దు చేయడం సరైందికాదని బుధవారం బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశానికి ఎంపీపీ సుబాష్‌రావు అధ్యక్షత వహించగా ఇన్‌చార్జి ఎంపీడీవో వివేక్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులు మంద అనిత, తుగుట తిరుపతి, కృష్ణమూర్తి, దుర్గం రాజేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో 500 మంది పేదలకు సంబంధించి పెన్షన్‌ను రద్దు చేయడం సరైందికాదన్నారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన మహేందర్ గత నెల 23వ తేదీన పెన్షన్‌రద్దు చేయించారని వారు పేర్కొన్నారు. ఈ విషయమై ఎంపీపీ సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించిన ఎంపీపీ సుబాష్‌రావు మాట్లాడుతూ గత ఉమ్మడి జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసిన జగన్మోహన్‌రావు మండలానికి చెందిన 500 పిన్షన్‌లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పెన్షన్‌ల రద్దు విషయం తేల్చే విషయం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉందని వీటిని పునరుద్ధరించేందుకు రాష్ట్ర గ్రామీణాబివృద్ధి శాఖ కమిషనర్ డీఆర్‌డీఏ పీడీ, జిల్లా కలెక్టర్ కర్ణన్‌ల దృష్టికి తీసుకువెళ్లి పెన్షన్‌ను పునరుద్దరించేలా చర్యలు చేపడుతామని ఎంపీపీ హామీ ఇచ్చారు. అనంతరం విద్య, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక శాఖ, ప్రజా పంపిణీ, గ్రామీణ త్రాగునీటి సరఫరా, విద్యుత్ నీటి పారుదల, ఎన్ఆర్ ఈజీఎస్, తదితర అంశాలపై సభ్యులు చర్చించారు. సమావేశానికి రాని ఆర్టీసీ, అటవీ శాఖ, మత్స్యశాఖ, ఆర్ అండ్‌బీ, గిరిజనాభివృద్ధి శాఖలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు సత్యనారాయణ, తార, ప్రభుత్వ వైద్యాధికారి శివప్రతాప్, వ్యవసాయ అధికారి మార్గం రజిత, ఎంఈఓ ఆర్ మోహన్, టీడీపీఓ వాసాల సిందూరాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్మృతి, పాల్గొన్నారు.

● ఉద్యాన పంటలను ప్రోత్సహించాలి

నెన్నెల: జిల్లాలోనే అత్యధికంగా మామిడి తోటలు ఉన్న నెన్నెల మండలంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ ప్రోత్సాహకాలు రైతులకు అందేలా చూడాలని ఎంపీపీ గడ్డం కల్యాణి అన్నారు. ఎంపీపీ అధ్యక్షతన బుధవారం మండల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ఉద్యాన రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. మండలంలో 3020 మంది పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేసినట్లు మండల విద్యాధికారి శ్రీధర్‌స్వామి తెలిపారు. వినాయక మండళ్లకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్సై బి. చందర్ పేర్కొన్నారు. రూ. 125కే విద్యుత్ మీటర్లు అందజేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ట్రాన్స్‌కో ఏఈ సదానందం పేర్కొన్నారు. మీటర్ల కోసం 1060 దరఖాస్తులు వచ్చాయన్నారు. హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని డిప్యూటీ రేంజర్ రమాదేవి కోరారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ కొడిపె భారతి, పీఏసీఎస్ చైర్మన్ ఇందూరి రమేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రాహీం, ఎంపీడీవో రాధాకృష్ణ, ఏవో వంశీకృష్ణ, ఏపీవో దుర్గాదాస్, ఏపీఎం విజయలక్ష్మి, హెచ్‌వో సౌజన్య, ఎంపీటీసీలు లింగయ్య, బుజ్జక్క, పద్మ, లలిత, సర్పంచులు అస్మా, సాగర్‌గౌడ్, తిరుపతిగౌడ్, స్వప్న, చిన్నక్క, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'మాదారంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి'

తాండూర్: తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాదారం టౌన్‌షిప్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని స్థానిక యువకులు కోరారు. ఈ విషయమై బుధవారం మాదారం టౌన్‌షిప్‌కు వచ్చిన ఎమ్మెల్యేకు యువకులు వినతిపత్రం అందజేశారు. ఎంతో మంది విద్యార్థులు పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్నారని, గ్రంథాలయం ఉంటే చదువుకునేందుకు వీలుగా ఉంటుందని యువకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే చిన్నయ్య గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీఇచ్చారు.

ఆల్ ముస్లిం, మైనార్టీ వేల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి పట్టణ ఆల్ ముస్లీం, మైనార్టీ వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటయింది. బుధవారం పట్టణంలోని కాల్‌టెక్స్‌లో ముస్లింలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్వర్ ఖాన్, ఉపాధ్యక్షుడు ఎండీ చాంద్‌పాష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండీ మునీర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేపట్టాలని నిర్ణయించారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా అబ్దుల్‌ఖాధర్, ఉపాధ్యక్షుడిగా తాజమోహినోద్దీన్, చాంద్‌ఖాన్, కార్యదర్శి రహెమాన్, కార్యదర్శి సభ్యులు బాబు జాని, ఎండీ అబీబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎండీ ముస్తాఫా, కోశాధికారిగా రసూల్ శరీఫ్, ఎంఎ దఫార్‌లను ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

● యూఎస్‌పీఎస్ జిల్లా అధ్యక్షురాలు శాంత కుమారి

భీమిని: ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీఎస్) మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు వి. శాంత కుమారి డిమాండ్ చేశారు. బుధవారం భీమిని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో యూఎస్‌పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగులు జిల్లా కేంద్రాలలో పెన్షన్ విద్రోహ దినంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పర్చాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆదోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉపాధ్యాయ మండల అధ్యక్షుడు దార రమేష్, తాండూర్ మండల అధ్యక్షుడు చక్రపాణి, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ మండల అధ్యక్షుడు కే. రవి, తపస్ మండల అధ్యక్షుడు ఎం. తిరుపతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'ఖాళీ క్వార్టర్లను విశ్రాంత కార్మికులకు కేటాయించాలి'

తాండూర్: సింగరేణి ఖాళీ క్వార్టర్లను విశ్రాంత కార్మికులకు కేటాయించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మాదారం టౌన్‌షిప్‌లో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను బుధవారం ఆయన స్థానికలతో కలిసి పరిశీలించారు. అనంతరం విశ్రాంత కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే చిన్నయ్య సమస్యను సింగరేణి సిఎండి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆయన వెంట టీబీజీకెఎస్ కేంద్ర కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, టీబీజీకెఎస్ ఏరియా కార్యదర్శి మంగీలాల్, జెడ్పీటీసీ మంగపతి సురేష్‌బాబు, సింగిల్ విండో చైర్మన్ గట్టు మురళీధర్‌రావు, ఎంపీటీసీలు సిరంగి శంకర్, సుబ్బ దత్తు మూర్తి, దుగుట స్వప్న, కో ఆప్షన్ సభ్యుడు రశీద్, విద్యుత్ ఎఈ శ్రీనివాస్, నాయకులు పురుషోత్తంగౌడ్, సాలిగాం బానయ్య, దుగుట శ్రీనివాస్, బోడ సతీష్, ఎ.సుభాష్, తదితరులు ఉన్నారు.



క్వార్టర్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

భూముల సర్వేపై సమగ్ర సమాచారం సేకరించాలి

● ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత వీఆర్వోలు, తహసీల్దార్లదే

● బెల్లంపల్లి ఆర్డీఓ వీరన్న



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వీరన్న

బెల్లంపల్లి టౌన్: ప్రభుత్వ భూముల సర్వేపై తహసీల్దార్‌లు, వీఆర్వోలు సమగ్ర సమాచారం కలిగి ఉండాలని బెల్లంపల్లి ఆర్డీఓ వీరన్న తెలిపారు. బుధవారం భూముల సర్వేపై బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, వీఆర్వోలకు స్థానిక ఎంఆర్ఓ కార్యాలయ ఆవరణలో ఒక్కరోజు శిక్షణ శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ మాట్లాడుతూ గ్రామంలో గల కాస్ర షేక్వారు, ప్రిసాల్ పహనిలపై సమగ్రంగా విచారణ సేకరించి విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. పట్టా, ప్రభుత్వ భూములు, ఆబాది, శిఖం, భూదాన్, ఇనాం, అటవీ భూమి, దేవదాయ భూమి తదితర వాటిపై సమగ్రంగా సర్వే నిర్వహించి సమగ్ర నివేదికను అందజేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి, తాండూర్, నెన్నెల, భీమిని, కాసిపేట, వేమనపల్లి, కన్నెపల్లి, తదిరత మండలాలకు చెందిన తహసీల్దార్లు కే సురేష్, రాంచంద్రయ్య, డీ సత్యనారాయణ, కవిత, యోగానంద్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజించాలి

● మట్టి ప్రతిమలు ప్రతిష్టిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ విద్యార్థుల ర్యాలీ

నెన్నెల: మట్టిగణపతులను పూజించాలని మండలంలోని మైలారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను చేత పట్టుకుని మట్టి ప్రతిమలు ప్రతిష్టిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి టౌన్: గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో ప్రజలు మట్టి వినాయకులను పూజించాలని కోరుతూ బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని జనహిత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో సభ్యులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సంఘం కోశాధికారి కైలాష్, నాయకులు కాంపెల్లి విజయ్‌కుమార్, దాసరి రంజిత్‌గౌడ్, వెంకటేష్, బండారి సురేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట: పర్యావరణ పరిరక్షణను కాపాడేందుకు మట్టి గణపతులే మంచివని తెలియజేస్తూ ముత్యంపెల్లి, సోమగూడెం, లంబడితాండ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల కోసం సంతకాల సేకరణ

నెన్నెల: మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి వేదిక ఆధ్వర్యంలో ఆవడం ఉన్నత పాఠశాలలో బుధవారం సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా టీవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి కునసోత్ సురేష్ మాట్లాడుతూ మండలంలో కాలేజీ లేక పోవడంతో పాస్ అయిన వారిలో సగం మంది అర్థాంతరంగా చదువులు మానేస్తున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటయ్యే వరకు తమ వేదిక ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, సహాయ కార్యదర్శి సాయికిరణ్ పాల్గొన్నారు.

పత్తి మొక్కలు వడలి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఏవో విజయ్

భీమిని: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు నిలిచిన నల్లరేగడి నేలల్లో పత్తి మొక్కలు వడలి పోకుండా రైతులు సకాలంలో స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి విజయ్ సూచించారు. బుధవారం మండలంలోని రాంపూర్, మల్లీడీ, బిట్టూరుపల్లి గ్రామాల్లో ఆయన చేలలో పత్తి పంటలను పరిశీలించి ఆక్కడి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ఇందుకోసం 2 శాతం యూరియా లేదా 19:19:19 లేదా 13:0:45 పోషకాలను నీటిలో కలుపుకోని 4 నుంచి 5 రోజుల వ్యవధిలో నేల తడి ఆరేవరకు పిచికారి చేసుకోవాలని, మోనోక్రోటోఫాస్, నీరు 1:4 ప్రకారం, ఇమిడా కోర్లోఫైడ్, నీరు 1:20 పాళ్లలో పిచికారి చేయాలన్నారు. రైతులు పంటచేలల్లో నీరు నిలువకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు.

28న కేజీబీవీ టీచర్ల ధర్నా

నెన్నెల: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల టీచర్లు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ధర్నా కరపత్రాలు, పోస్టర్ల విడుదల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పదో పీఆర్సీ ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లకు, ఉపాధ్యాయులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో మహిళా ఉపాధ్యాయులకు వర్తింపజేసే ఆకస్మిక సెలవులు 20, ప్రత్యేక సెలవులు 7 వర్తింజేయాలన్నారు. ఉచిత వైద్యం కోసం హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల అధ్యక్షులు చక్రపాణి, కేజీబీవీ టీచర్లు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములు విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రులు కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

● అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలి ● పీస్ కమిటీ సమావేశంలో సీపీ విక్రంజిత్ దుగ్గల్, కలెక్టర్ ఆర్వీ కర్ణన్



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ దుగ్గల్



పాల్గొన్న హిందూ, ముస్లిం మత పెద్దలు

మంచిర్యాల క్రైం: హిందూ, ముస్లిం సోదరులు వినాయక నవరాత్రి ఉత్సవాన్ని, బక్రీద్ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ విక్రంజిత్ దుగ్గల్, కలెక్టర్ ఆర్వీ కర్ణన్ సూచించారు. బుధవారం ఎస్‌సీపీ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్, జిల్లా పోలీస్ అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ విక్రంజిత్ దుగ్గల్ మాట్లాడుతూ హిందూ, ముస్లింలు సోదర భావంతో మెలగాలన్నారు. ప్రజలు మట్టి విగ్రహాలతో తయారు చేసిన గణపతులనే పూజించాలన్నారు. రసాయనాలతో చేసిన విగ్రహాలు వాడడం వల్ల నీరు కలుషితమై ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ముఖ్యంగా వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలన్నారు. ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకునే మండపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బలవంతంగా ఎవరి వద్ద చెందాలు వసూలు చేయరాదన్నారు. విద్యుత్ పర్మిషన్ తీసుకోవాలని, డీజేలు వాడవద్దని, పది గంటల లోపు మైక్‌లు ఆపివేయాలని, ఎలాంటి మత్తు పదార్థాలు, మద్యం సేవించరాదన్నారు. మైకు అనుమతిని పోలీస్ స్టేషన్‌లోతీసుకోవాలని, రాత్రి సమయంలో తప్పనిసరిగా వలంటరీలను ఉంచాలని, ఆసుపత్రులకు, విద్యా సంస్థలకు అసౌకర్యం కలిగించ కూడదన్నారు. షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలపై జాగ్రత్తలు వహించాలన్నారు. నిమజ్జనానికి సూచించిన సమయాల ప్రకారం మండపాల యజమానులు, భక్తులు పోలీసులకు సహకరించాలన్నారు. వినాయకుని ఉత్సవం మొదలుకొని నిమజ్జనం వరకు ఆయా కమిటీ నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలన్నారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించి నీటి కాలుష్యాన్ని నివారించాలన్నారు. నిమజ్జనం సమయంలో నీటి లోతుకు వెళ్లకుండా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. గూడెం వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం నాలుగు క్రేన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యుత్ దీపాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు రోడ్ మ్యాప్ పాటించి నిమజ్జనానికి సహకరించాలన్నారు. ప్రతీ ఒక్కరు హరితహారాన్ని విజయవంతం చేసేందుకు మండపాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా హిందూ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భారీ విగ్రహాలను తరలించేందుకు ఓవర్ బ్రిడ్జి వద్ద డివైడర్‌ను తొలగించాలని విన్నవించారు. రోడ్డు మరమ్మతులు చేయాలని, డిష్ కేబుల్, నెట్ కేబుల్లు భారీ విగ్రహాలకు అడ్డం రాకుండా తొలగించాలని విన్నవించారు.

బక్రీద్ సమయంలో పోలీసులు తమకు సహకరించాలని ముస్లిం కుల పెద్దలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ జాన్‌వెస్లీ, ఏసీపీలు చెన్నయ్య, కవిత, ఆర్డీఓలు శ్యామలాదేవి, వీరన్న, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మంచిర్యాల ఇంచార్జి సీఐతో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, హిందూ, ముస్లిం కుల పెద్దలు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో మానసికోల్లాసం

● జిల్లా స్థాయి పోటీల్లో ఎంపీపీ వివేకానందరెడ్డి



ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

మంచిర్యాల క్రైం: క్రీడలతో విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఎదుగుతారని ఎంపీపీ వివేకానందరెడ్డి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ఎంపీపీ వివేకానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం తరసీఐ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు క్రీడల్లో తప్పనిసరిగా శ్రద్ధ చూపించాలన్నారు. క్రీడలతో రిజర్వేషన్‌ల వల్ల ఉద్యోగాలు సైతం పొందవచ్చన్నారు. అనంతరం విద్యాశాఖ అధికారి రవికాంత్‌రావు మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

ఈ పోటీల్లో జిల్లా నుంచి సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ వివేకానందరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు చంద్రమోహన్‌గౌడ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర కాలనీలో తీరనున్న కష్టాలు

తాగునీటి సమస్య పరిష్కారానికి చైర్‌పర్సన్ హామీ

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలోని గంగపుత్ర కాలనీలోని తాగునీటి సమస్యపై ఆంధ్రజ్యోతి మినిలో మూడు రోజుల క్రితం 'నీరు లేదు.. దారి లేదు..' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సీపీ విద్యావతి స్పందించారు. ఈ సందర్భంగా కాలనీలో బుధవారం తాగునీటి సమస్యపై వాకాబు చేశారు. త్వరలోనే తాగునీటి సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం చూయించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోనే ఉన్నప్పటికీ విస్తరణ పరిధి మాత్రం మండలంలోకి రావటం బాధాకరమైన విషయమైనప్పటికీ 100 మంది తాగునీటి కష్టాలు తీర్చేందుకు మానవీయ కోణంలో ఈ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గంగపుత్ర కాలనీ వాసులు అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మా కష్టాలను వెలుగులోకి తెచ్చిన ఆంధ్రజ్యోతికి ఎప్పటికీ రుణ పడి ఉంటామని కాలనీ వాసులు పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు



జైపూర్‌లో మాట్లాడుతున్న విప్ నల్లాల ఓదెలు

జైపూర్: సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు కార్యకర్తలకు సూచించారు. కష్టపడి పని చేసిన వారిని పార్టీ గుర్తిసుందని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొన్న వారితో పాటు తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడుతున్న వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. బంగారు తెలంగాణ కోసం పరితపిస్తున్న సీఎం కేసీఆర్ ప్రజా ప్రయోజనాల దృష్టితో అనే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నిధులు, నీరు, నియామకాలతో అభివృద్ధి సాధ్యమవుతోందని భావించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో 44 వేల చెరువులను మిషన్ కాకతీయ పథకం ద్వారా పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక లక్షా 26 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 60 సంవత్సరాలు అభివృద్ధికి నోచుకోని తెలంగాణ అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు బురుదజల్లేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రతిపక్షం లేకుండా టీఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఓదెలు పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు సంక్షేమం కోరి ఎమ్మెల్యేగా నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసినట్లు పేర్కొన్న ఆయన గ్రామ పంచాయతీల పరిధిలో అంతర్గత రోడ్లు నిర్మించాల్సివుందని పేర్కొన్నారు. ప్రత్యేక ప్రణాళికతో అంతర్గత రోడ్లు నిర్మించడం కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొంటూ పార్టీ నాయకులను, కార్యకర్తలను భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపీపీ మెండె హేమలత, జెడ్పీటీసీ సభ్యులు జర్పుల రాజకుమార్ నాయక్, ఉమ్మడి మండలం టీఆర్ఎస్ ఇన్‌చార్జీ చేకుర్తి సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ రిక్కుల మధుకర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మంతెన లక్ష్మన్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చల్ల విశ్వంబర్ రెడ్డి పాల్గొన్నారు.

'నాణ్యతతో కూడిన బొగ్గును సకాలంలో అందించాలి'

శ్రీరాంపూర్: నాణ్యతతో కూడిన బొగ్గును సకాలంలో వినియోగదారులకు అందించాలని క్వాలిటీ జీఎం నాగభూషన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన శ్రీరాంపూర్‌లోని సింగరేణి అతిథి గృహంలో శ్రీరాంపూర్ ఏరియా అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌లో పోటీ ఎక్కువగా ఉన్నందున వినియోగదారులకు అందించే బొగ్గును నాణ్యతగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జీఎం సత్యనారాయణ, డీవైజీఎం క్వాలిటీ శ్రీనివాసరెడ్డి, పీఓ కవీంద్ర, ఐకే ఓసీపీ అధికారి రాజేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వేతన పెరుగుదలకు అంగీకరించకుంటే సమ్మె

● హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రియాజ్‌అహ్మద్

శ్రీరాంపూర్: బొగ్గు గని కార్మికుల పదో వేతన ఒప్పందంలో కనీసం 25శాతం వేతన పెరుగుదలకు యాజమాన్యాలు, ప్రభుత్వం అంగీకరించకపోతే జాతీయ సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త బొగ్గు గనుల సమ్మె తప్పదని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్‌బోర్డు సభ్యుడు రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురువారం ఢిల్లీలో పదో వేతన ఒప్పందానికై జేబీసీసీఐ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు యాజమాన్యం, ప్రభుత్వం 21శాతం వేతన పెరుగుదల, 4శాతం కోల్ ఫీల్డ్ అలవెన్సుపై ఖరారు చేయలేదన్నారు. భూగర్భ అలవెన్సులు, స్పెషల్ అలవెన్సులు, అటెండెన్స్ బోనస్ ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తూ యాజమాన్యాలు మొండికేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్, కార్యదర్శి తిరుపతిగౌడ్, సారయ్య, ముస్కె మల్లేష్, శ్రీనివాస్, అశోక్‌కుమార్, నూనె శ్రీనివాస్, నర్సింగరావు, బానయ్య, తన్వీర్, బాబురావు, పోశం, నర్సయ్య పాల్గొన్నారు.

'గుర్తింపు సంఘాన్ని నిలదీయాలి'

గోదావరిఖని: సింగరేణి గుర్తింపు కార్మిక సంఘాలుగా సమస్యలు పరిష్కరించకుండా మళ్లీ ప్రచారానికి వచ్చే సంఘాలను నిలదీయాలని ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ అబ్బన్న, తెలంగాణ సింగరేణ ఉద్యోగుల సంఘం(టీఎస్‌యూఎస్) అధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో జాతీయ కార్మిక సంఘాలు, ఇప్పుడు టీబీజీకేఎస్ వారసత్వ ఉద్యోగాలు, డిస్మిస్డ్ కార్మికులకు ఉద్యోగాలు ఇప్పించకుండా కార్మికులను మోసం చేశాయని విమర్శించారు. కార్మికుల కోసం, కార్మికు ల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కరించే సంఘాలను ఎన్నుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఈ నెల 26న సింగరేణి రిజిష్టర్డ్ సంఘాలన్నీ సమావేశమై భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్‌ఐజీకేఎస్ అధ్యక్షుడు ఎంఏ గౌస్, ఎస్‌ఐజీకేఎస్ కార్యదర్శి సదానందం, ఎస్‌జీఎల్‌బీకేఎస్ కార్యదర్శి రాములు, ఐఎఫ్‌టీయూ నాయకుడు రాజేషం పాల్గొన్నారు.

కార్మికులకు 50 శాతం పెన్షన్ చెల్లించాలి

బెల్లంపల్లి టౌన్: కార్మికులకు 50 శాతం పెన్షన్ చెల్లించాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి నర్సయ్య తెలిపారు. బుధవారం పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల జరిగిన పదో వేతన ఒప్పందం సమావేశంలో కోల్ ఇండియా యాజమాన్యంతో జాతీయ కార్మిక సంఘాలు కుమ్మక్కయ్యాయని తెలిపారు. ప్రతి కార్మికుడికి పది నెలలకు పెన్షకు సంబంధించి డబ్బులు తెచ్చి ఇచ్చే వారని, దానిని 30 నెలలకు పెంచడంతో పెన్షన్‌లో 7 శాతం వరకు కోత విధించేందుకు జాతీయ కార్మిక సంఘాలు ఒప్పందం చేసుకోవడం అన్యాయమన్నారు. సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు రాజలింగు, కుమారస్వామి, సత్యనారాయణ, రమేష్, తిరుపతి, బాస్కర చారి పాల్గొన్నారు.

'కార్మికులు, యూనియన్ ప్రతినిధులతో సత్సంబంధాలు పెంచుకోవాలి'

శ్రీరాంపూర్: సింగరేణి పర్సనల్ విభాగంలో పని చేసే అధికారులు కార్మికులు, యూనియన్ల ప్రతినిధులతో సత్సంబంధాలు పెంచుకోవాలని కార్పొరేట్ జీఎం పర్సనల్, వెల్ఫేర్ అండ్ సీఎస్‌ఆర్ ముజాహిద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన శ్రీరాంపూర్‌లోని సింగరేణి అతిథి గృహంలో పర్సనల్ విభాగం అధికారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని గనులు, డిపార్టుమెంట్లు, జీఎం కార్యాలయంలో పని చేసే పర్సనల్ అధికారులు కార్మికుల సంక్షేమంపై శ్రద్ధ వహించాలన్నారు. యూనియన్ ప్రతినిధులతో పారిశ్రామిక సంబంధాలు ఏర్పర్చుకుని కార్మికుల సంక్షేమానికి పాటు పడాలన్నారు. సమావేశంలో డీవైజీఎం దీక్షితులు, పీఎం రమేష్, డీవైజీఎం పర్సనల్ కిరణ్, తుకారాం, అనిల్‌కుమార్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు ఢిల్లీలో పదో జేబీసీసీఐ సమావేశం

● 21 శాతం వేతన పెంపుతో ఎంఓయూ చేసుకునే అవకాశం

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల): గురువారం ఢిల్లీలో జేబీసీసీఐ పదో సమావేశం జరగనుంది. దేశంలోని బొగ్గు గని కార్మికుల పదో జేబీసీసీఐ (వేతన కమిటీ) సమావేశం రాంచీలో మూడు రోజులు జరిగింది. ఈ సమావేశంలో 2016 జూలై 1 వరకు ఉన్న బేసిక్‌పై 21 శాతం వీడీఏ, ఎఫ్‌డీఏ, అటెండెన్స్ బోనస్ సహా కలుపుకొని వేతన పెంపుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఎంఓయూ మాత్రం చేసుకోలేదు. తొమ్మిదో వేతన ఒప్పందం సందర్భంగా 4 శాతం కోల్‌ఫీల్డ్ అలవెన్సును ఇచ్చారు. దానిని కొనసాగించడానికి చర్చల్లో అంగీకరించి ఎంఓయూ చేసుకునే సమయానికి వ్యతిరేకించారు. దీంతో కార్మిక సంఘాల నాయకులు ఎంఓయూ చేసుకోలేదు. సమావేశాన్ని గురువారానికి వాయిదా వేశారు. ఢిల్లీ వేదికగా తిరిగి జేబీసీసీఐ పదో సమావేశం జరగనుంది. అలవెన్సులపై ఒక అవగాహనకు రాకుంటే సమ్మెకు వెళ్లాలని కూడా సంఘాలు సిద్ధమైనట్లు కార్మిక నాయకులు పేర్కొంటున్నారు. తొమ్మిదో వేతన ఒప్పందాల సందర్భంలోనూ ఎన్నడూ ఈ విధంగా ప్రభుత్వ వైఖరి లేదని సీనియర్ నాయకులు, కార్మికులు పేర్కొంటున్నారు. దాదాపు ఎంఓయూ అయిపోయిందని పత్రికలకు, మీడియాకు చెప్పేసిన నాయకులు ఆ తరువాత యాజమాన్యం వైఖరితో ఖంగుతిన్నారంటే అతిశయోక్తి కాదు. దశాబ్దాలుగా లాభాలలో ఉన్న బొగ్గు సంస్థల్లో యాజమాన్యం, ప్రభుత్వం వేతనాలు పెంచడానికి చేస్తున్న తాత్సారం అందుకు చేస్తున్న కసరత్తు ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. సింగరేణి కార్మికులైతే కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర నిరసన భావంతో ఉన్నారు. సింగరేణి నుంచి వేల కోట్ల రూపాయలు ప్రతీ సంవత్సరం డివిడెంట్ పన్నుల రూపంలో తీసుకుంటూనే అటు కోల్ ఇండియా నుంచి కూడా పదివేల కోట్లకు తగ్గకుండా ప్రతీసారి వసూలు చేస్తున్నారని, దానిని నిర్వీర్యం చేసే విధంగా పెట్టుబడుల ఉపసంహరణ వైపు మొగ్గడంపై కూడా వ్యతిరేకత చోటు చేసుకుంటున్నది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి నుంచి రూ. 2,888 కోట్లు కేంద్రం రూ. 3,168 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం డివిడెంట్ల కింద వివిధ పన్నులు, రాయల్టీల కింద తీసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ కార్మికులకు ఇచ్చే విషయం వచ్చేసరికి ఈ విధంగా వ్యవహరించడం సరికాదని, దానికోసం ఎన్నడూ లేని విధంగా ప్యాకేజీలు ఇవ్వడమేమిటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. అటు కోల్ ఇండియా నుంచి కూడా రూ. 12 వేల పైచిలుకు కోట్లు పన్నుల కింద కేంద్రం వసూలు చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో వేతనాలు, అలవెన్సులు పెంచడం కోసం ఎందుకు జాప్యమంటూ కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

వేజ్‌బోర్డు ఒప్పందం కోసం సీఐటీయూ ఆందోళన



రామకృష్ణాపూర్‌లో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఆంధ్రజ్యోతి,మంచిర్యాల: కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌లో మార్పులు, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ సమస్య పరిష్కారం చేయకుండా గుర్తింపు ఎన్నికలకు వెళ్లడానికి నిరసనగా సీఐటీయూ ఆధ్వర్యంలో దేశం వ్యాప్తంగా బొగ్గు గనుల్లో బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సింగరేణిలోను 6 జిల్లాలోని 11 ఏరియాలలో ధర్నాలు, అనంతరం హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్‌కు వినతిపత్రాలు అందిచామని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ వెంకటస్వామి, సంజీవ్, రాయలింగు, ఐలయ్య, శ్రీనివాస్, జైనాలాబోదిన్ పేర్కొన్నారు.

శ్రీరాంపూర్: సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్చకుండా, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ఇవ్వకుండా గుర్తింపు ఎన్నికలు ప్రకటించడాన్ని నిరసిస్తూ బుధవారం శ్రీరాంపూర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆర్కె-6, ఆర్కె-7, ఆర్కెన్యూటెక్ గనుల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి గనుల మేనేజర్లకు వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు నర్సింహారావు, ఏరియా ఉపాధ్యక్షుడు భూపతిరావు, డివిజన్ నాయకులు శంకర్, రాజయ్య, జగన్ మోహన్, గట్టయ్య పాల్గొన్నారు.

కాసిపేట: బొగ్గు పరిశ్రమల్లో కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్చకుండా వారసత్వ ఉద్యోగాలు ఇవ్వకుండానే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడాన్ని సీఐటీయూసీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా బుధవారం సీఐటీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యధర్శి సంకె రవి ఆధ్వర్యంలో కాసిపేట గని మేనేజర్ సైదులుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 పరిధిలోని గనులు, డిపార్ట్‌మెంట్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయా గనులు, విభాగాల అధికారులకు బుధవారం సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతి పత్రాలను అందజేశారు. డివిజన్ కార్యదర్శి ఉల్లి మొగిలి మాట్లాడారు. సమస్యలు పరిష్కారాని నోచుకోక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే యాజమాన్యం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు శంకర్, రాజేషం, వెంకన్న, ఎస్ వెంకటేశ్వర్లు, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

ఇరుగు.. పొరుగు..

స్వచ్ఛ్ పక్వాడపై అవగాహన

భూపాలపల్లిటౌన్: స్వచ్ఛ్‌పక్వాడపై సింగరేణి అధికారులు బుధవారం భూపాలపల్లిలోని పలు కాలనీల్లో తిరిగి అవగాహన కల్పించారు. 28, 29తేదీలలో స్వచ్ఛ్‌భారత్, పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ముందస్తుగా ఆయా కాలనీల మహిళలకు అవగాహన కార్యక్రమం చేపట్టింది. బుధవారం పట్టణంలోని సుభాష్‌కాలనీలో, మిలీనియం క్వార్టర్‌లోని సూపర్‌బజార్ పార్కులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్, అధికార ప్రతినిధి డాక్టర్ రాజేంద్రకుమార్ అవగాహన కల్పించారు. గృహిణులు తమతమ వంటగదులు, క్వార్టర్ల చుట్టుపక్కల చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో తిరుపతి, సంక్షేమ అధికారి మదార్‌సాహెబ్, సేవా కార్యదర్శి పుష్పలత, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాస్తవ లాభాలను ప్రకటించాలని ఏఐటీయూసీ డిమాండ్

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వైగట్టయ్య, కేంద్ర ఉపాధ్యక్షుడు వేల్పుల నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యాజమాన్యం వాస్తవ లాభాలను గోప్యంగా ఉంచడం సరైన విధానం కాదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ. 395 కోట్ల లాభాలు వచ్చాయని యాజమాన్యం ప్రకటించినప్పటికీ గత ఏడాదితో పోలిస్తే ఉత్పత్తి లక్ష్యాలు ఈ ఏడాది అధికంగా వస్తే లాభాలు మాత్రం తక్కువ చేసి చూపెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు ప్రభుదాస్, జాకబ్, కనకయ్య, రంగు శ్రీను, రామస్వామి, మల్లేష్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: సింగరేణి యాజమాన్యం సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి 30శాతం వెంటనే కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం అన్ని గనులు, డిపార్టుమెంట్లపై ధర్నా చేసి అధికారులకు మెమోరాండాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సార్పీ-3గని, ఆర్కె-6గని వద్ద ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, ల్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ 2016-17 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలన్నారు. కార్యక్రమాల్లో కార్యదర్శులు కిషన్‌రావు, బాజీసైదా, ఫిట్ కార్యదర్శి వీరమల్లు, మేక శ్రీనివాస్, మురళీచౌదరి, నాగభూషణం, ప్రశాంత్, శ్రీనివాస్, భూమయ్య, కొమురయ్య, మల్లేష్, లక్ష్మినారాయణ, వెంకటి, పాల్గొన్నారు.



ఆర్కె-6 గని వద్ద వినతిపత్రం సమర్పిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: వాస్తవ లాభాలను ప్రకటించి 30శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని ఆర్జీ-2లోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లపై ఏఐటీయూసీ శ్రేణులు బుధవారం నిరసనకు దిగాయి. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, అన్నారావు, రాజారత్నం, శ్యాంసన్, వెంకట్రావ్, సత్యనారాయణ, ప్రభాకర్, జగ్గారావు, నసీమొద్దీన్‌ఖాన్, సంపత్, రాజసాగర్, తిరుపతి, సాంబశివరావు పాల్గొన్నారు.

మందమర్రి/రామకృష్ణాపూర్: లాభాలవాటా 30 శాతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మందమర్రి ఏరియాలోని అన్నిగనుల, డిపార్ట్‌మెంట్ల వద్ద ఏఐటీయూసీ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్రసత్యనారాయణ, సహాయ కార్యదర్శి బి.సుదర్శన్, సోమిశెట్టి రాజేశం, అంకతి సాయిలు, దేవసాని సాంబయ్య, రాందాసు, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మణ్ సెంట్రల్ కార్యదర్శి బానుదాసు, నాయకులు ఇప్పకాయల లింగయ్య, సాంబయ్య, గాజుల రాయమల్లు, జనార్ధన్, మొండి, అక్కల శంకర్‌పాల్గొన్నారు.

జైపూర్ : లాభాలను గని కార్మికులకు చెల్లించాలని ఏఐటీయూసీ శ్రీరాంపూర్ ఏరియా ఏఐటీయూసీ ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి వేణుమాధవ్ డిమాండ్ చేశారు. బుదవారం ఇందారం 1ఏ గని మేనేజర్ ఓదెలుకు ఏఐటీయూసీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయాలి

● డీఈవో రవికాంత్‌రావు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో

మంచిర్యాల రూరల్: జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్‌లు, డివిజనల్ రిసోర్స్ పర్సన్‌లు కృషి చేయాలని డీఈవో రవికాంత్‌రావు అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వయోజన విద్యా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీఓలు, డీఆర్‌పీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా మార్చాలన్నారు. వయోజన విద్యా కేంద్రాలను (ఏఈసీ) సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఏఈసీ కేంద్రాలకు సప్లయి చేయబడిన సామాగ్రి ప్రస్తుత స్దితిని తెలియజేస్తూ రిపోర్ట్ అందజేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్ఐఓఎస్ పరీక్ష వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదోన్నతిపై వెళ్తున్న డీఈవో కార్యాలయ సిబ్బంది ఫైజల్‌ను వయోజన విద్యాశాఖ తరుఫున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, డీఆర్‌పీలు, ఎంసీఓలు పాల్గొన్నారు.

శంకరయ్య స్థలం రీ సర్వే చేయించి ఇస్తాం

● తహసీల్దార్ ఇంతియాజ్‌అహ్మద్

● ఆంధ్రజ్యోతి వార్తా కథనానికి స్పందన

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: బుధవారం ఆంధ్రజ్యోతి జిల్లా ట్యాబ్‌లైట్‌లోని మొదటి పేజీలో ప్రచురితమైన " జాగను మింగి జబర్ధస్తీ" అనే వార్తా కథనానికి మందమర్రి తహసీల్దార్ ఇంతియాజ్‌అహ్మద్ స్పందించారు. శంకరయ్యకు సంబంధించిన 36 ఎకరాల స్థలం రీ సర్వే చేయించి ఇస్తామని పేర్కొన్నారు. స్థలం వేరే చోట ఉందా. లేక సోలార్‌పవర్‌ప్లాంటులో ప్లాంటు నిర్మిస్తున్న స్థలంలో ఉందా సర్వే ద్వారా తేలిన తరువాత ఇస్తామన్నారు.

అఖిల పక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో

జన్నారం : మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బుధవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు రియాజోద్దీన్, పేరం శ్రీనివాస్, రాజేశ్వర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, డిగ్రీ చదవాలంటే ప్రైవేట్ కళాశాలకు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థికి న్యాయం జరగాలంటే మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ మనోహర్‌రావు రాస్తారోకో చేస్తున్న ప్రదేశానికి చేరుకొని ప్రభుత్వ కళాశాల ఏర్పాటు కోసం అధికారులకు నివేధిక పంపుతామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో నాయకులు పూర్ణపు రాజారాం, విద్యార్థి సంఘాల నాయకులు మంద రాజేష్, నందనకరి మహేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

● కలెక్టర్‌కు ఎంపీపీ బేర సత్యనారాయణ వినతి

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: కబ్జాదారుల చేతి నుంచి సర్వే నెంబర్ 22లో గల 2.37 ఎకరాల స్థలం కబ్జాకు గురైందని దీనిని కాపాడాలని బుధవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించామని మంచిర్యాల ఎంపీపీ బేర సత్యనారాయణ తెలిపారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 22లో 7. ఎకరాల 37గుంటల ప్రభుత్వ భూమి ఉంది. 1988లో రాచమడుగు రంగారావు అనే వ్యక్తికి 5 ఎకరాలు అందులో నుంచి లావణిపట్టా చేయించారన్నారు. ప్రభుత్వ భూమిని అమ్మడానికి వీలు లేకున్నప్పటికి రంగారావు ఎకరం 20గుంటల భూమిని ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా అమ్మేశాడని ఆరోపించారు. మిగిలిన 2.37గుంటల భూమిని కొంత మంది ఆక్రమించుకున్నారని ఆయన తెలిపారు. అక్కడి గ్రామ పంచాయతీ కోసం డంప్‌యార్డు ఏర్పాటుకు డబుల్ బెడ్‌రూంల ఏర్పాటు కోసం అవసరం ఉంటుందని అధికారులు అంతకుముందు ఆ స్థలాన్ని పరిశీలించారన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన కలెక్టర్‌ను కోరారు.

నల్లనేలలో ఎన్నికల హడావుడి...

● 2019 ఎన్నికలే లక్ష్యంగా రాజకీయ పార్టీల అడుగులు ● వారసత్వ ఉద్యోగాలే ఎజెండాగా ప్రచార వ్యూహం

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)

మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలలో సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికల హడావుడి రాజకీయ పార్టీలలో మొదలైంది. అక్టోబర్ 5న సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలే ఎజెండాగా అన్ని పార్టీలు, యూనియన్లు ముందుకు వెళ్లేలా వ్యూహరచన చేస్తున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ఆయా రాజకీయ పార్టీలు తమ సన్నాహాలను ప్రారంభించాయి. చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గాలపై అలాగే పెద్దపల్లి పార్లమెంట్, ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాలపై కూడా ఈ ఎన్నికల ప్రభావం ఉంటుంది. సింగరేణిలో 2016 ఆగస్టులో జరగాల్సిన యూనియన్ ఎన్నికలు దాదాపు ఒక ఏడాది ఆలస్యంగా జరుగుతున్నాయి.

రెండు జిల్లాలలోని ఐదు అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలలో ప్రస్తుతం టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు ఉన్నారు. 2014లో సిర్పూర్ నియోజకవర్గం మినహా అన్నింటిలోనూ టీఆర్‌ఎస్ విజయం సాధించింది. సిర్పూర్ నుంచి బీఎస్పీ అభ్యర్థిగా విజయం సాధించిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అనంతరం టీఆర్‌ఎస్‌లో చేరిపోయారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని మరింత పటిష్టం చేసుకోవడం కోసం టీఆర్‌ఎస్ నాయకులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. గత 2012 యూనియన్ ఎన్నికలలో శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలలో టీఆర్‌ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ విజయం సాధించింది. అదే స్ఫూర్తిని ప్రస్తుతం కొనసాగించాలని ప్రయత్నాలు చేస్తున్నది. ఇందు కోసం ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ సన్నద్ధమవుతున్నారు. వారసత్వ ఉద్యోగాలకు సంబంధించి అమలు విషయంలో కోర్టు తీర్పు కొంత ఆటంకం కలిగించినప్పటికీ కార్మికులు పరిస్థితిని అర్థం చేసుకుంటారని టీఆర్‌ఎస్ నాయకులు చెబుతున్నారు. తామే వారసత్వ ఉద్యోగాలు సాధించి ఇస్తామని టీఆర్‌ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ నాయకులు పేర్కొంటున్నారు.

● విజయంపై ఎవరి ధీమా వారిదే..

2012 యూనియన్ గుర్తింపు ఎన్నికలలో బెల్లంపల్లి ఏరియాలో ఏఐటీయూసీ విజయం సాధించి ప్రాతినిధ్య సంఘంగా కొనసాగింది. ఈ యూనియన్ ఎన్నికలలో సీపీఐ, కాంగ్రెస్ అనుబంధ ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్యన యూనియన్ ఎన్నికల పొత్తుపై చర్చలు జరుగుతున్నాయి. కాబట్టి విజయం తమదేనని ఆ యూనియన్లు భావిస్తున్నాయి. 2019లో ఇదే కలయికతో జనరల్ ఎన్నికలలోనూ విజయాన్ని సొంతం చేసుకోవచ్చనే వ్యూహంతో ఆ యూనియన్‌లు, పార్టీలు ఉన్నాయి.

బీజేపీ మద్దతుతో బీఎంఎస్ రంగంలో ఉంది. బీఎంఎస్‌కు విజయం చేకూరకున్నా ఎన్నికలలో ఓట్ల సంఖ్య పెరగొచ్చని, ఈ ప్రభావం 2019లో ఉంటుందని ఆ పార్టీ భావిస్తోంది. వారు కూడా తమ క్యాడర్‌ను సన్నద్ధం చేస్తున్నారు. టీడీపీ అనుబంధ టీఎన్‌టీయూసీని కూడా రంగంలో ఉంది. గతంలో చేసిన అభివృద్ధి పనులను కార్మికులకు వివరించేందుకు టీడీపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. మొట్టమొదటి సారి లాభాల వాటా బోనస్ ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబేనని ప్రచారం చేయడానికి ఆ శ్రేణులు సిద్ధమవుతున్నాయి. కార్మికులు పోరాటాల ద్వారానే ఏదైనా సాధించవచ్చని, ఎన్నికలు ముఖ్యం కాదనే లైన్‌లో ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూలు ఉన్నాయి. ఇక ఎలాంటి రాజకీయ పార్టీకి అనుబంధంగా లేని హెచ్‌ఎంఎస్ తమకు కార్మికుల ఆదరణ లభిస్తోందని చెబుతోంది. ప్రభుత్వ సలహాదారు, టీఆర్‌ఎస్ నాయకుడు ఎస్.వేణుగోపాల చారి ప్రభావం చూపు అవకాశం ఉంది. సీఐటీయూ యూనియన్ తరపున సీపీఎం క్యాడర్ రంగంలోకి దిగే అవకాశం ఉంది. సీఐటీయూ మిలిటెంట్ పోరాటాల ద్వారా కార్మికులకు దగ్గర కావడానికి ప్రయత్నాలు చేస్తుంది.

ఏఐటీయూసీ నిరంతరం ఏదో ఒక కార్యక్రమం చేస్తూనే ఉంటుంది. ఏఐటీయూసీ గతంలో మూడు సార్లు, ఐఎన్‌టీయూసీ ఒకసారి, టీబీజీకేఎస్ ఒకసారి గుర్తింపు సంఘంగా సింగరేణిలో కొనసాగిన దాఖలాలున్నాయి. మొత్తానికి రాజకీయ పార్టీలన్నీ కూడా సింగరేణి ఎన్నికల మీద ప్రత్యేక దృష్టిని సారించాయంటే అతిశయోక్తి కాదు. రాష్ట్ర, కేంద్ర రాజకీయ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం సింగరేణి ఎన్నికల ప్రచారానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

హరిత గణపతులనే పూజించాలి

● జిల్లా అటవీ శాఖ అధికారి ప్రభాకర్



మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న గ్రీన్‌కోర్ కమిటీ అధ్యక్షుడు యోగేశ్వర్

మంచిర్యాల క్రైం: ప్రతీ ఒక్కరు మట్టితో చేసిన హరిత గణపతులనే పూజించాలని మంచిర్యాల జిల్లా అటవీ శాఖ అధికారి ప్రభాకర్ అన్నారు. బుధవారం గ్రీన్‌కోర్ కమిటి, విద్యాధికారి రవికాంత్‌రావు ఆద్వర్యంలో అటవీ శాఖ కార్యాలయంలో హరిత గణపతులను తయారు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మట్టి గణపతులు వాడి నీటి కాలుష్యాన్ని నివారించాలన్నారు.

రసాయనాలతో తయారు చేసిన గణపతులను వాడడం వల్ల నీరు కలుషితమై ప్రజలు రోగాల భారీన పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌కోర్ కమిటి రాష్ట్ర అద్యక్షుడు గుండేటి యోగేశ్వర్, అధికారులు శ్రీకాంత్, రేవతిరెడ్డి, రాజేష్‌గౌడ్, రమేష్, తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు వృత్తి నైపుణ్య శిక్షణ

నస్పూర్: మంచిర్యాల జిల్లాలోని కార్మిక శాఖలో గుర్తింపు కార్డు కలిగి ఉన్న భవన నిర్మాణ కార్మికులకు 15 రోజుల పాటు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వబడుతుందని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. న్యాక్ ఆద్వర్యంలో నిర్వహించే వృత్తి నైపుణ్య శిక్షణలో పాల్గొనే వారికి శిక్షణ కాలంలో బోజన వసతితో పాటు రోజుకు రూ. 300ల వేతనం, ధృవపత్రాన్ని కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్లంబర్, మేషన్, ఎలక్ట్రీషన్ విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఆదార్ కార్డ్, రేషన్ కార్డు, భవన నిర్మాణ సంఘం నమోదు కార్డు, నాలుగు పాస్ ఫోటోలతో ఈ నెల 26వ తేదీలోపు సీసీసీలోని న్యాక్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. వివరాల కోసం 9866004325, 9492743052, 3363313318 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

‘ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి’

భీమిని: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల, కొమరంభీం జిల్లాల స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజినల్ ఆర్గనైజర్ సరోజ అన్నారు. బుధవారం భీమిని మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ గడ్డం మహేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అన్నివర్గాల ప్రజలకు అందేలా చూడాలని, గ్రామాల్లో తమను గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవచేయాలని పిలుపు నిచ్చారు. ముందుగా అజెండా ప్రకారం ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించగా ప్రజా ప్రతినిధులు అధికారుల తీరుపై మండిపడ్డారు. హార్టికల్చర్ కార్యక్రమాలపై గ్రామాల్లో అవగాహన కల్పించడం లేదని ఆ శాఖ అధికారి కుమార్‌పై సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో సక్రమంగా పనిచేయడం లేదని, తన సంతకాలను జజ్జరెల్లి ఆశాకార్యకర్త ఫోర్జరీ చేస్తున్నారని జజ్జరెల్లి సర్పంచ్ నైతం నారాయణ ఆరోపించారు.



స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్‌కు సన్మానం

సంతకాలను ఫోర్జరీ చేసినట్లు నిరూపణ అయితే, విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఆశాలపై శాఖా పరమైన చర్యలు తీసుకొంటామని వైద్యుడు అనీష్ అన్నారు. మండలంలో గతంలో నిర్మించిన ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల బిల్లులు నేటికీ రావడం లేదని, జన్కాపూర్ ప్రాజెక్ట్ ఎడమ, కుడి కాల్వల్లో చెట్లతో పూడుక పోయాయని కాల్వలకు మరమ్మత్తులు చేపట్టాలని, గ్రామాల్లో విద్యుత్ లైన్లు కిందికి వేళాడు తున్నాయని వాటిని సరి చేయాలని జన్కాపూర్ ఎంపీటీసీ సభ్యుడు మాధవరపు నర్సింగారావు అన్నారు. భీమిని మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు ప్రారంభించడం లేదని వైస్ ఎంపీపీ గడ్డం మహేశ్వర్ గౌడ్ ఆరోపించారు. ఎంపీటీసీలకు సంబంధించిన రూ.30 వేల రూపాయల గౌరవ వేతనం తక్కువగా వచ్చాయని ఆరుదీనిపై నెలలుగా వీటిపై ఫిర్యాదు చేసినప్పటికీ ఎంపీడీఓ పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ సభ్యులు నిలబడి నిరసన తెలిపారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మహిళా ఆర్గనైజర్ సరోజకు ఎంపీటీసీ, సర్పంచులు, అధికారులు పూల మాలలతో, శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ చే ఉత్తమ కార్యదర్శిగా అవార్డు అందుకున్న జన్కాపూర్ గ్రామ కార్యదర్శి జోసెఫ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, వైస్ ఎంపీపీ గడ్డం మహేశ్వర్ గౌడ్, జెడ్పీటీసీ మొహన్, ఏఓ విజయ్, ఎంఈఓ మహేశ్వర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పోచన్న, ట్రాన్స్‌కో ఏఈ రాంమనోహర్, ఏపీఓ స్వాతి పాల్గొన్నారు.

ఆయు(ష్)వు లేని కేంద్రాలు

- అరకొర సిబ్బందితో అందని సేవలు
- నామమాత్రంగా మందుల సరఫరా
- పర్యవేక్షణ కరువు
- ఆయుష్ కార్యకలాపాలు

మంచిర్యాల టౌన్: అల్లోపతి వైద్యానికి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏవైయూఎస్‌హెచ్ (ఆయుర్వేద, యోగా నేచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి) కేంద్రాలు జిల్లాలో నిర్జీవంగా మారుతున్నాయి. ఆయుష్ ఆసుపత్రులపై సరియైన పర్యవేక్షణ లేక రోగులకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. సిబ్బంది కొరత కారణంగా ఆయుష్ కేంద్రాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వడం లేదు. 1995లో కేంద్ర ప్రభుత్వం ఐఎస్ఎంహెచ్ (ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ అండ్ హోమియోపతి) విభాగాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం 2003 నవంబర్‌లో ఆయుష్‌గా నామకరణం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధతో 2014 నవంబర్ 9న ఆయుష్‌ను మరింతగా పటిష్టం చేసేందుకు ప్రత్యేకంగా మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అజమాయిషీలో ఆయుష్ కేంద్రాలు పని చేయాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ ప్రణాళికకు భిన్నంగా మంచిర్యాల జిల్లాలో కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

● డిస్పెన్సరీలకు భవనాలు కరువు...

జిల్లాలో ఆయుష్‌కు సంబంధించి 9 ఆయుర్వేద, 3 యునాని రెగ్యులర్ డిస్పెన్సరీలు ఉన్నాయి. వీటితోపాటు ఎన్ఆర్‌హెచ్ఎం(నేషనల్ రూరల్ హెల్త్ మిషన్), యోగా నేచురోపతి ఆసుపత్రుల్లో రోగులకు వైద్య సేవలందుతున్నాయి. హోమియోపతికి సంబంధించి జిల్లాలో ఒక్క ఆసుపత్రి కూడా లేకపోగా ఉన్న డిస్పెన్సరీలు కూడా సొంత భవనాలులేక ఆయా ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్న నస్పూర్ ఆయుష్ కేంద్రానికి సొంత స్థలం ఉన్నా అందులో భవన నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. స్థానిక పీహెచ్‌సీకి సమీపంలో ఆయుష్ కేంద్రం కోసం 4 గుంటల స్థలాన్ని కేటాయించారు. జిల్లా కేంద్రంలోనే ఆయుష్ పరిస్థితి ఇలా ఉంటే ఇతర ప్రాంతాల్లోని కేంద్రాల స్థితిగతులు ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. జిల్లాలోని నస్పూర్, జన్నారం, తపాల్‌పూర్, కాసిపేట, నీల్వాయి, మందమర్రి, దేవాపూర్, తాండూర్, కన్నెపెల్లిలో ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలు ఉన్నాయి. యునానికి సంబంధించి చెన్నూర్, నెన్నెల, బెల్లంపల్లిలో డిస్పెన్సరీలు ఉన్నాయి. వీటికి ఎక్కడాకూడా పక్కా భవనాలు లేకపోవడం గమనార్హం.



ఆయుష్ కేంద్రంలో అరకొరగా ఉన్న మందులు

● అరకొర సిబ్బంది....

ఆయుర్వేద డిస్పెన్సరీల్లో వైద్యుడు, ఫార్మాసిస్టు, అటెండర్ తప్పనిసరిగా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే జిల్లాలోని చాలా డిస్పెన్సరీల్లో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో రోగులకు సరియైన వైద్యం లభించడం లేదు. జన్నారంలో వైద్యుడు, ఫార్మాసిస్టు మాత్రమే ఉన్నారు. అలాగే తపాల్‌పూర్‌లో ఫార్మాసిస్టు లేడు. కోటపల్లిలో అటెండర్ పోస్టు ఖాళీగా ఉండగా నీల్వాయి, మందమర్రిలలో వైద్యులు లేకపోవడంతో ఫార్మాసిస్టు, మేల్ నర్సు వైద్య సేవలందిస్తున్నారు. దేవాపూర్‌లో అటెండర్ లేకపోగా తాండూర్‌లో ఫార్మాసిస్టులేడు. కన్నెపల్లిలో వైద్యుడు ఒక్కరే ఉండటం గమనార్హం. అలాగే యునాని వైద్యశాలల్లో చెన్నూర్, నెన్నెల డిస్పెన్సరీలలో పూర్తిస్థాయి వైద్య సిబ్బంది ఉండగా బెల్లంపల్లి యునాని వైద్యశాలలో కేవలం కాంపౌండరే చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా యోగా నేచురోపతికి సంబంధించి జిల్లాలో కేవలం జైపూర్ మండలంలోనే డిస్పెన్సరీ ఉంది. అయితే ఇందులో వైద్యురాలు సెలవుపై వెళ్లడంతో యోగాపై అవగాహన క్యాంపులు మరుగునపడి ఆయుష్‌కు ప్రజలు దూరంగా ఉండవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. నస్పూర్ మెడికల్ ఆఫీసర్ ఆర్ జగన్మోహన్‌కు అదనంగా నీల్వాయి, మందమర్రి, చెన్నూర్, బెల్లంపల్లి, నెన్నెలతో పాటు కుమరంభీం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట డిస్పెన్సన్సరీల బాధ్యతలు అప్పగించారు. దీంతో పర్యవేక్షణ కొరవడి ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు.

● చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు..

ఆయుష్‌తోపాటు నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందులో పనిచేసే వైద్యులు, ఇతర సిబ్బందికి ఆయుష్ మాదిరిగా వేతనాలు ఉండవు. ఎన్ఆర్‌హెచ్ఎంలో పనిచేసే వైద్యుడికి నెలసరి వేతనం రూ. 20వేల వరకు ఉండగా, ఫార్మాసిస్టుకు రూ. 10వేలు, నర్సులకు రూ. 7030 ఉండగా సిబ్బంది సంఖ్య సరిపడా లేక ఉన్నవారిపై అదనపు భారం పడుతోంది. వేతనాలు కూడా సక్రమంగా అందకపోవడంతో ఎన్ఆర్‌హెచ్ఎం సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో ఎన్ఆర్‌హెచ్ పథకం కింద తాళ్లపేట, లక్షెట్టిపేట, కుందారం, బెల్లంపల్లిలలో ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలు ఉన్నాయి. అలాగే హోమియో వైద్యానికిగాను హాజీపూర్, చెన్నూర్, కాసిపేట మండలాల్లో ప్రభుత్వ వైద్యశాలలున్నాయి. యునానికి దండేపల్లి, వెంకట్రావ్‌పేటలో వైద్యశాలలు ఉన్నాయి.

● పర్యవేక్షణ లోపం....

ఆయుష్ వైద్య చికిత్సపై ఉన్నతాధికారుల పర్యవేక్షణలేక వైద్యం కుంటుపడుతోందనే ఆరోపణలున్నాయి. ఆయుష్‌కు సంబంధించి జిల్లాలో పర్యవేక్షణాధికారి లేరు. వరంగల్‌లోని ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.వి జయ్‌కుమార్ ఒక్కరే చాలా జిల్లాల ఆయుష్ కేంద్రాలను పర్యవేక్షించాల్సి వస్తోంది. దీంతో సిబ్బంది సైతం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా జిల్లాకు ప్రత్యేకంగా పర్యవేక్షణ అధికారి నియమించి ఆయుష్ కేంద్రాలను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బడ్జెట్ కేటాయించాలి...

-జగన్మోహన్, నస్పూర్ మెడికల్ ఆఫీసర్



ఆయుష్ కేంద్రాల్లో స్టేషనరీ కొనుగోళ్లు, ఇతరత్రా ఖర్చుల కోసం ప్రభుత్వం అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి. డిస్పెన్సరీలకు స్వంత భవనాలులేని కారణంగా పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందడం లేదు. పక్షవాతం, ఇతరత్రా వ్యాధుల చికిత్స కోసం ఆసుపత్రుల్లో బెడ్ సౌకర్యం కల్పించాలి.



నస్పూర్‌లో ఆయుష్ వైద్యశాల కొనసాగుతున్న పీహెచ్‌సీ భవనం

మృత్యుకుహరం

- ప్రమాదాలకు నిలయంగా ఖానాపూర్-తర్లపాడ్ రహదారి
- నెల రోజుల వ్యవధిలో ఇద్దరు మృతి
- మిషన్ భగీరథ తవ్వకాలతో ఇక్కట్లు
- నాలుగు నెలలుగా తొలగించని మట్టి కుప్పలు
- ఒక వైపు మట్టితో మూసుకుపోయిన రోడ్డు
- పట్టించుకోని అధికారులు

ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రం నుంచి తర్లపాడ్ వెళ్లే రహదారి మృత్యు కుహరంగా తయారైంది. నెల రోజుల వ్యవధిలోనే ఐదు రోడ్డు ప్రమాదాలు జరిగి ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఖానాపూర్ నుంచి పెంబి మండలంతో పాటు కడెం, జన్నారం, లక్షెట్టిపేట్ మీదుగా మంచిర్యాల వైపు వెళ్లే



ఈనెల 11వ తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో సంఘటన స్థలంలో క్షతగాత్రులు (ఫైల్)

వాహనాలన్నీ ఈ రహదారి మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. ఖానాపూర్ నుంచి తర్లపాడ్ వరకు కేవలం మూడు కిలో మీటర్ల దూరం మాత్రమే ఉన్న ఈ రోడ్డు ఏళ్లు గడుస్తున్నా వెడల్పునకు నోచుకోలేదు. ఖానాపూర్ నుంచి తర్లపాడ్ వెళ్లే రహదారి వెంబడి రోడ్డు పక్కన మట్టి కుప్పలు ప్రమాదకరంగా ఉన్నాయి. దాదాపు నాలుగు నెలల క్రితం కడెం నుంచి ఖానాపూర్‌కు నీరు తెచ్చేందుకు మిషన్ భగీరథ పథకంలో భాగంగా అధికారులు రోడ్డు పక్కన తవ్వకాలు చేపట్టి పైపులైను వేశారు. ఈ పైపు లైను వేసిన అనంతరం కొన్ని చోట్ల మట్టిని పూడ్చలేదు. దీంతో తర్లపాడ్ నుంచి ఖానాపూర్ వచ్చే రోడ్డు వెంబడి చాలా చోట్ల మట్టికుప్పలు అలాగే ఉన్నాయి. ఈ మట్టి కుప్పలు ఉండడంతో పాటు రోడ్డు చిన్నదిగా ఉండడం ప్రమాదాలకు కారణం అవుతోంది. ఖానాపూర్ మార్కెట్ యార్డు వద్ద రోడ్డు పక్కన నిలిచి ఉంటున్న నీటిని తొలగించేందుకు రాజీవ్ చౌక్ సర్కిల్ వద్ద కల్వర్టు నిర్మించారు. ఈ పనులు ముగించుకున్న కాంట్రాక్టరు తన పని ముగించుకుని రోడ్డు పక్కన పోసిన మట్టిని తొలగించలేదు. దీంతో ఈ సర్కిల్‌లో రెండు వైపుల నుంచి ఉన్న రహదారి ఒక వైపు దాదాపుగా మూసుకుపోయింది. దీంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

● వరుస ప్రమాదాలు..

ఖానాపూర్ - తర్లపాడ్ రహదారి వెంట నెల రోజుల వ్యవదిలోనే ఐదుకు పైగా ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. మూడు ప్రమాదాల్లో వాహన దారులు చిన్న చిన్న గాయాలతో బయటపడగా రెండు ప్రమాదాల్లో మాత్రం ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ నెల 11వ తేదిన ఖానాపూర్ రాజీవ్‌చౌక్‌లో రెండు ద్విచక్రవాహనాలు డీకొనడంతో పెంబి మండలం పస్పుల అటవీశాఖ బీట్ అధికారి ముస్తాక్, తర్లపాడ్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవరు రవిలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వీరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 12వ తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో కత్తెర ప్రశాంత్, బత్తుల శ్రీకాంత్ అనే ఇద్దరు యువకులు మృతి చెందారు. రోడ్డు చిన్నదిగా ఉండడం, రోడ్డు పక్కన మట్టి కుప్పలు ఉండడం వాహనదారుల పాలిట శాపంగా మారుతుంది. ఓ వైపు మట్టి కుప్పలుండడంతో వెగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్థంబాలు, చెట్లను డీ కొంటున్నాయని ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డు వెడల్పు పనులు చేపట్టే వరకైన రోడ్డు పక్కన ఉన్న మట్టికుప్పలను తొలగించి తాత్కలికంగా రక్షణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఖానాపూర్-తర్లపాడ్ రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న మట్టికుప్పలు

మట్టి కుప్పలు తొలగించడంలో నిర్లక్ష్యం

- నంది రామయ్య, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి



ఖానాపూర్ తర్లపాడ్ రోడ్డు వెంబడి మిషన్ భగీరథ పథకంలో భాగంగా పైపు లైను తవ్వి మట్టి కుప్పలను రోడ్డు పక్కనే నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రాజీవ్‌చౌక్‌లో పనులు నిర్వహించిన కాంట్రాక్లరు ఇప్పటి వరకు రోడ్డుపై పోసిన మట్టికుప్పలు తీయకపోవడంతో ఒకవైపు రోడ్డు మూసుకుపోయింది. అధికారులు వెంటనే స్పందించి మట్టికుప్పలు తొలగించాలి.

మా గ్రామానికి చెందిన పలువురు ప్రమాదాలకు గురయ్యారు

- గుండేటి నరేష్, వాహనదారుడు, తర్లపాడ్



ఖానాపూర్ నుంచి తర్లపాడ్ వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా ఉండడంతో మా గ్రామస్థులు పలువురు గాయపడ్డారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో తర్లపాడ్‌కు చెందిన రవి తీవ్రంగా గాయపడి ఇంకా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. అధికారులు స్పందించి రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు చేపట్టాలి.

ఆర్‌అండ్‌బీ పరిధిలోకి వచ్చింది

- భీమ్‌సింగ్ ఆర్‌అండ్‌బీ ఏఈఈ, ఖానాపూర్



ఖానాపూర్ నుంచి తర్లపాడ్ వెళ్లే రహదారి సుమారు రెండు నెలల క్రితమే పంచాయతీరాజ్ నుంచి ఆర్‌అండ్‌బీ పరిధిలోకి తెస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించాం. రోడ్డు వెడల్పు చేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



మట్టి గణేశుడిని తయారు చేస్తున్న తిరుపతి

మట్టి గణేశుల 'తిరుపతి'



- పదేళ్లుగా వినాయకుల తయారీ
- మట్టి బొమ్మలు, కుండల తయారీలోనూ నేర్పరి

మట్టి గణేశులను వినియోగించాలని

చాలా కాలంగా పర్యావరణ వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణకు చాలా మంది మట్టి గణేశులను ఉపయోగిస్తున్నారు. వీటిని తయారు చేయడంలో మంచిర్యాల పట్టణానికి చెందిన తిరుపతికి మంచి పేరుంది. అందుకే తిరుపతిని మట్టి గణేశుల తయారీకి కేరాఫ్ అడ్రస్‌గా చెబుతారు. ఆయన మంచిర్యాలలో దశాబ్ద కాలంగా మట్టి గణేషులను తయారు చేస్తున్నాడు. తల్లి సత్తమ్మ, భార్య శైలజ కూడా ఇదే పని చేస్తారు. రసాయనాలు ఉపయోగించకుండా మట్టితో గణపతులను అందంగా తీర్చిదిద్దడంలో తిరుపతి నేర్పరి. గణేశుల సీజన్ అయిపోగానే కుండలు తయారు చేసి అమ్ముతారు. పెళ్లిళ్ల సీజన్‌లోనూ మట్టి బొమ్మలను తయారు చేస్తాడు. తిరుపతి ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ మట్టి బొమ్మలకు, కళాకారులకు ఆదరణ కరువైందని, తమను ప్రోత్సహించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల



మట్టి గణేశులను సిద్ధం చేస్తున్న తిరుపతి భార్య శైలజ



చక్రంపై వినాయకుడి విగ్రహాన్ని చేస్తున్న తిరుపతి





తిరుపతి ఇంట్లో తయారు చేసిన వివిధ రకాల మట్టి గణేశులు

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్వెమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగిల్స్ విజేత?
ఎ) పీటర్ గేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వొనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్దిపేట)
సి) నవీపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితీష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మంధన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జౌ(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్‌ఎస్‌వి తరిణి
బి) ఐఎన్‌ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్‌ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్‌ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుదాషెవ్' ఇటీవల ఏ దేశం తరఫున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సోహైల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మీవిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లేట్ క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
